1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం | మార్చి 08, 2025 | www.navatelangana.com



గూడు చెదిరి.. గుండె బరువెక్కి..

- కళకళలాడిన పల్లె నేడు కన్నీటి కుండైంది..
- జ్ఞాపకాలను తలచి గుండె బరువెక్కింది
- పరిహారం కోసం పలుమార్లు బైఠాయింపు
- పట్టించుకోని స్థానిక ప్రజాప్రతినిధులు
- కన్నీటితో కదిలింది మరోచోటికి

చుట్టూ పచ్చని పొలాలు,బాధను పంచుకునే బంధాలు,నిత్యం నీటితో కళకళలాడే పక్కనే ఉన్న చర్లగూడెం పాత చెరువు నర్సిరెడ్డి గూడెం గ్రామంతో ముడి పెట్టుకుని ఉన్నాయి. అక్కడ కొన్ని తరాలుగా ప్రజలు కష్టసుఖాలను పంచుకుంటూ,ఆటపాటలతో నిత్యం వ్యవసాయ పనులతో తమ జీవనాన్ని కొనసాగించారు.అలాంటిది ప్రాజెక్టు నిర్మాణంతో ఆ గ్రామం ప్రస్తుతం నిర్మానుషమైంది.జ్ఞాపకాలన్నీ ఒక్కొక్కటిగా చెదిరిపోయాయి.ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయని త్వరలో నీటి విడుదలకు కసరత్తులు జరుగుతున్నాయని అధికారులు గ్రామాన్ని ఖాళీ చేయాలని ఒత్తిడి చేయడంతో చేసేదేమీ లేక గ్రామస్తులు చివరిసారిగా తమ ఇల్లు వాకిలి పరిసరాలను చూసుకొని విలపిస్తూ తమ సామగ్రి తీసుకొని ఊరిని వదిలి నివాసం కోసం వేరే ప్రాంతాలకు వెళుతున్నారు.

నవతెలంగాణ-మర్రిగూడ

డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా 6200 కోట్ల వ్యయంతో 14.47 టీఎంసీల సామర్థ్యం కలిగిన మండలంలోని చర్లగూడెం రిజర్వాయర్ ఏర్పాటుకు 2014లో గత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు శ్రీకారం చుట్టారు. 10 సంవత్సరాలుగా కొంత ఒడిదుడుకుల మధ్య ప్రస్తుతం దాదాపుగా ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి.ఈ ప్రాజెక్టు కింద నల్లగొండలో 14 మండలాలు, మహబూబ్ నగర్ 5 మండలాలు లబ్దిపొందనున్నాయి. నల్లగొండకు 3,41,500 ఎకరాలు, మహబూబ్ నగర్ 31550 ఎకరాలకు ఆయకట్టు నీరు అందనుంది.

ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి.. నీటి విడుదలకు రంగం సిద్ధం అవుతుంది. ప్రాజెక్ట్ ముంపు గ్రామమైన నర్సిరెడ్డి గూడెంను ఖాళీ చేయమని గత కొన్ని నెలలుగా అధికారులు గ్రామ ప్రజలను ఒత్తిడికి గురి చేస్తున్నారు. తరతరాలుగా ఆ గ్రామంతో ముడిపడి ఉన్న కుటుంబాలు పుట్టెడు దు:ఖంతో తమ ఇండ్లను ఖాళీ చేసి మరోచోటికి వెళుతున్నారు.

పనులు అడ్డుకున్నా పట్టించుకోలే

ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం గ్రామస్తులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందలేదు.289 మందికి ప్లాట్లను చింతపల్లి మండల కేంద్రంలో కేటాయించారు.35 మందికి ఇంకా ఇండ్ల స్థలాలు కేటాయించలేదు. 20 మందికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందలేదు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ పలుమార్లు గ్రామస్తులు పనుల అడ్డుకున్నా స్థానిక ప్రజాప్రతినిధులు గాని,అధికారులు గాని కనికరించలేదని బాధితులు పేర్కొంటున్నారు. అధికారులు



కాంట్రాక్టర్లతో కుమ్మక్కై తమ సమస్యను పట్టించుకోలేదన్నారు. ఎన్నికల అప్పుడు అంత హైరానా చేసిన నాయకులు గెలిచిన తర్వాత మొహం చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు పనులు అడ్డుకోవడం పోలీసులు వచ్చి సర్ది చెప్పడం అంత శరామాములైపోయిందని వారు వాపోతున్నారు.

పుట్టెడు దుఃఖంతో మరోచోటికి పయనం

800 మంది జనాభా 350 మంది ఓటర్లు చుట్టూ పచ్చని పొలాలు,బాధను పంచుకునే బంధాలు,నిత్యం నీటితో కళకళలాడే పక్కనే ఉన్న చర్లగూడెం పాత చెరువు నర్సిరెడ్డి గూడెం గ్రామంతో ముడి పెట్టుకుని ఉన్నాయి. అక్కడ కొన్ని తరాలుగా ప్రజలు కష్టసుఖాలను పంచుకుంటూ,ఆటపాటలతో నిత్యం వ్యవసాయ పనులతో తమ జీవనాన్ని కొనసాగించారు. అలాంటిది ప్రాజెక్టు నిర్మాణంతో ఆ గ్రామం ప్రస్తుతం నిర్మానుషమైంది.జ్ఞాపకాలన్నీ ఒక్కొక్కటిగా చెదిరిపోయాయి. ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయని త్వరలో నీటి విడుదలకు కసరత్తులు జరుగుతున్నాయని అధికారులు గ్రామాన్ని ఖాళీ చేయాలని ఒత్తిడి చేయడంతో చేసేదేమీ లేక గ్రామస్తులు చివరిసారిగా తమ ఇల్లు, వాకిలి పరిసరాలను చూసుకొని విలపిస్తూ తమ సామగ్రి తీసుకొని ఊరిని వదిలి నివాసం కోసం వేరే ప్రాంతాలకు వెళుతున్నారు. ఎవరిని కదిలించినా ప్రస్తుతం కన్నీటి గాథలే ఉన్నాయి. తమ జ్ఞాపకాలు మరికొన్ని రోజులలో నీటిలో మునిగిపోతాయని తలచి కన్నీటి పర్యంతమవుతున్నారు.

ప్రాజెక్టు చరిత్రలో వారి త్యాగం పదిలం

ప్రాజెక్టు నిర్మాణ చరిత్రలో వారు చేసిన త్యాగం తరతరాలు నిలిచిపోతుంది.తమ తరతరాల ఆస్తులను,జ్ఞాపకాలను వదులుకున్న వాళ్ల త్యాగాన్ని ఎంత వర్ణించినా తక్కువే.ప్రాజెక్టు పుణ్యమా అని ఆ గ్రామంతో పెనవేసుకున్న బంధాలు ఒక్కొక్కటిగా కనుమరుగైపోతున్నాయి. భవిష్యత్ తరాల మనుగడ కోసం వాళ్ళు చేసిన తెగువ అంతా ఇంతా కాదు అని మండలంలోని ఇతర గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ఆ గ్రామస్తులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఊరును విడవాలంటే బాధగా ఉంది
కాటం నవీన్ (నర్సిరెడ్డిగూడెం)

నిత్యం మా ఊరు ఎంతో సందడిగా ఉండేది.ముత్యాలమ్మ పండుగ మా ఊర్లో ఫేమస్. మరో కొద్ది రోజుల్లో మా ఊరు నీటిలో మునిగిపోతుందని తలుచుకుంటేనే చాలా బాధేస్తుంది. అంతా ఒకటిగా ఉన్నా మా గ్రామ ప్రజలు ప్రస్తుతం స్థిర నివాసం,బ్రతుకుతెరువు కోసం వేరే వేరే ప్రాంతాలకు వెళుతున్నారు.

స్థానిక సమస్యలపై ప్రజా పోరు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నకిరేకల్

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై ప్రజా పోరు నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం ఒంటెపాక వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకనుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో, పట్టణాలలో ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలలో ఇండ్లు లేనివారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితరాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి జాబితాను రూపొందించి వాటి సాధన కోసం ప్రజల పక్షాన పోరాడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఆరు గ్యారెంటీల పథకాలు అమలు చేస్తామన్న హామీలను నేటికీ అమలు చేయడం లేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, సన్న వరి ధాన్యానికి బోనస్ నేటికీ జమ కాలేదన్నారు. ప్రభుత్వాలు హామీల అమలులో విఫలమైన తీరును ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, మండల కమిటీ సభ్యులు ఎరుకలి అంజయ్య, ఒంటెపాక కృష్ణ, గురుజ స్వరూప, అక్కెనపల్లి సైదులు, సాకుంట నరసింహ, జిల్లా ఉపేందర్, లెగిసెట్టి శ్రీనివాస్, మర్రి వెంకటయ్య, బొడ్డుపల్లి లక్ష్మీ నరసయ్య, వెంకట రంగారెడ్డి, పాలడుగు పరమేష్, పాలడుగు నరసింహ పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో నేర్చుకుంటే అన్ని రంగాల్లోనూ రాణిస్తారు


నవతెలంగాణ -క్లాక్‌టవర్



ఆత్మస్థైర్యంతో తగిన సమయంలో ప్రతిది నేర్చుకుంటే అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తారని సఖి కేంద్రం కో ఆర్డినేటర్ ఎం. సునీత, సఖి కేంద్రం కౌన్సిలర్ నాగమణి చెప్పారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవంను ఎంవియన్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎం. సునీత, నాగమణి మాట్లాడుతూ పురుషులతో సమానంగా మనం కూడా అన్ని రంగాలలో ముందుకు వెళ్లుతున్న కూడా నేటికి లింగవివక్షత కొనసాగుతుందన్నారు. ఉద్యోగాలకు ప్రిపరేషన్ అవుతున్న అభ్యర్థులు సమయం వృథా చేయకుండా ఇష్టంగా చదవడం ద్వారా మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని తెలిపారు. ఏ చిన్న అవకాశం దొరికిన దానిని ఉపయోగించుకొని ఎంచుకున్న గమ్యానికి చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వహణ కార్యదర్శి పి. నర్సిరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థలతోపాటు చట్టసభలలో కూడా మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు. సమాజంలో నేటికి మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలతోపాటు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు, ఆత్మ రక్షణకు కరాటేలో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. పేద విద్యార్థులు, నిరుద్యోగ యువతి యువకులకు ,ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తమ ట్రస్టు పనిచేస్తుందన్నారు. వేసవి కాలంలో కంప్యూటర్, కరాటే, టైలరింగ్, చిత్రలేఖనం, డ్యాన్ నేర్పించనున్నట్లు చెప్పారు. మాసంస్థ ఇచ్చే అన్ని రకాల శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్యాకల్టీ పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

9న ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ - నాంపల్లి



మార్చ్ 9, ఆదివారం రోజున నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి, ఫీనిక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్టు నాంపల్లి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని గ్రామాల నుండి కంటి పరీక్షల నిమిత్తం శిబిరానికి రావడానికి ఉచిత రవాణా, మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించడం జరుగుతుందని, అవసరమైన వారికి కంటి పరీక్షల అనంతరం ఉచిత ఆపరేషన్ చేయించడం కూడా జరుగుతుందని పేర్కొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై సర్వే

నవ తెలంగాణ- త్రిపురారం



శుక్రవారం మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి దైద శ్రీను మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను గ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ఆరో వార్డులో డ్రైనేజీ సరిగ్గా లేక నీళ్లు బయటకు వెళ్ళగా నానా ఇబ్బందులు పడుతున్నామని. రుణమాఫీ అందరికీ కాలేదని రైతు భరోసా అందరికి అందలేదుఅని గ్యాస్ సబ్సిడీ రావడం లేదని ఇండ్లు, ఇండ్ల స్థలాలు రేషన్ కార్డు ఇవ్వలేదని నిరుద్యోగ భృతి 2500 ఇవ్వలేదని పరిపాలన సరిగా లేదని సర్వే దృష్టికి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు వెంకన్న, గోగుల ఇద్దయ్య, బిక్షం పల్లపు వెంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత లక్ష్యంగా పురోగమించాలి

నవతెలంగాణ-వేములపల్లి



మహిళా సాధికారత లక్ష్యంగా మహిళలందరూ అన్ని రంగాల్లో పురోగమించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను శాలువులతో సన్మానించి, మొమెంటో ను అందించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజికంగా అన్ని రంగాలలో ముందుకు రాణిస్తూ ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. మహిళలను చిన్నచూపు చూడవద్దని, మహిళలను గౌరవించిన చోట శుభాలు వర్ధిల్లుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మజ్జిగపు పద్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మజ్జిగపు సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శేఖర్ ,మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపాల్ రావు, గౌరు శ్రీనివాస్, సైదులు, నాగలక్ష్మి, మట్టమ్మ, సంధ్య, సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాళ్ల వెల్లంల చెరువు నింపాలి



నవతెలంగాణ-చిట్యాల

పిల్లాయిపల్లి కాలువ ద్వారా తాళ్లవెల్లంల చెరువు నింపాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం మండలంలోని తాళ్లవెల్లంల గ్రామంలో ప్రజా సమస్యల పై నిర్వహించిన సర్వే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాళ్ల వెల్లంల గ్రామానికి పిల్లాయిపల్లి కాలువ ద్వారా వెలిమినేడు, పేరేపెల్లి ,కిష్టాపురం గ్రామాల మీదుగా తాళ్ల వెల్లంల చెరువు నింపడానికి అవసరమైన కాలువల నిర్మాణం చేపట్టి సాగునీరు అందించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు పామనగుల్ల అచ్చాలు, పార్టీ మండల కమిటీ సభ్యుడు నకిరేకంటి రాములు, పామనుగుల్ల దశరథ, వెంకులు,మారయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ..మాజీ ఎంపీటీసీ



నవతెలంగాణ-మర్రిగూడ

రంజాన్ పండుగ ఉపవాస ప్రార్థనలో భాగంగా శుక్రవారం మండలంలోని లెంకలపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ అయితగోని వెంకటయ్య ం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. మసీదులో ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మేతరి శంకర్,సలీం,అక్బర్,బిక్కు, ఇమామ్,తదితరులు,పాల్గొన్నారు.

ఇంటర్నల్ కమిటీ చైర్ పర్సన్‌గా ఆచార్య వసంత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో మహిళలు విద్యార్థినుల లైంగిక వేధింపుల సంఘటనలు, విచారణలు రక్షణకోసం అంతర్గత కమిటీని ఏర్పాటు చేస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. ఆచార్యులు అంజిరెడ్డి, రేఖ , సరిత, విజయలక్ష్మి ,నల్లగొండ సీఐ మహిళా పోలీస్ స్టేషన్ సభ్యులుగా కమిటీ రెండేళ్లపాటు కొనసాగనుంది.

మందుబాబులకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాల..!



నవతెలంగాణ-పెద్దవూర

కాపలాలేని ప్రభుత్వ పాఠశాలలు మందుబాబులకు అడ్డాలుగా మారుతున్నాయి. గ్రామాల్లో వీధివీధికో బెల్టు షాపు ఉండటంతో రాత్రి అయితే చాలు ప్రభుత్వ పాఠశాలలను కూడా మందుబాబులు అడ్డాగా మల్చుకుంటున్నారు. పాఠశాల అవరణంలోనే సిగిరెట్లు తాగి అక్కడే వేస్తున్నారు. గురువారం చలకుర్తి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని తూర్పు పూలగూడెం ప్రాథమికపాఠశాల లో గ్రామానికి చెందిన కొందరు మందుబాబులు తాగి బాత్ రూము ముందు మందుబాటిళ్ళు అక్కడే పగుల గొట్టి వది వెళ్తున్నారు. దీంతో ఉదయం పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయురాలు కవిత వచ్చి చూడగా బాత్రూము, మరుగుదొడ్ల ముందు మందు బాటిళ్ళు, వాటర్ బాటిల్లు, పగులగొట్టిన బాటిల్లు సూసి గ్రామస్తులకు సమాచారం తెలిపారు. గ్రామస్తులు అక్కడికి చేరుకొని సుశారు ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ సీసా బేచ్చెల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇక పై ఇలాంటివి జరుగకుండా గ్రామస్తులు చూడాలని కోరారు. అలాగే పాఠశాలలో మందు తాగిన వారిని తెలుసుకొని మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలని కోరారు. ప్రభుత్వ ప్రా థమిక పాఠశాలలో నిత్యం ఇదేతంతు జరుగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ విషయం పై పోలీసులకు పిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి



- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ -నిడమనూరు

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే కార్మిక ఖాతాలో వేస్తామన్న వేతనాలు రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎంపీడీవో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అర్హత కలిగిన వాళ్ళను పర్మినెంట్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అవి అమలు చేయకపోగా నెలలు తరబడి వేతనాలు పెండింగ్ లో ఉంటున్నాయని విమర్శించారు. పెరిగిన ధరలతో చాలీచాలని వేతనాలతో అవి సకాలంలో రాక గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా ఇస్తామన్న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, నాయకులు శేఖర్, గ్రామపంచాయతీ కార్మికులు శ్రీను ,ఉదయ్, విజయ్, క్రాంతి, రాములు, వెంకటమ్మ, సైదమ్మ, మైసయ్య, సైదమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్లాక్ టవర్ : గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రతి నెల 5వతారీఖు లోపల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని ,గ్రామపంచాయతీ కార్మికుల మెడకు గుదిబండ లాగా ఉన్న మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు.



అనంతరం ఎంపీడీవో వెంకటరెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. . ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు చింతకింది భద్రయ్య వడ్డె గాని యాదయ్య పోలే నాగమణి పొట్టపంగా సైదులు మల్లేష్ సైదమ్మ అంజమ్మ యాదయ్య సుధాకర్ మహేందర్ సైదమ్మ నవనీత లింగస్వామి రవి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు: చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ వరుకుప్పల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . శుక్రవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి మండల ఎంపీడీవో శాంతి కుమారి కి అందజేశారు. ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి ,ఎర్రగోని లింగయ్య, కోశాధికారి పెద్దమ్మ, కొండోజు సత్యనారాయణ, కొప్పుల లింగయ్య , ఎర్ర అరుణ , శివశంకర్ , దశరథ , గోసు కొండ రామచంద్రం , నరసింహ, గోవర్ధన్ , సుజాత ,పార్వతమ్మ , అండాలు, లక్ష్మి తదితరులు ఉన్నారు.

చండూరు : రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే కార్మిక ఖాతాలో వేస్తా అన్న వేతనాలు రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల



చేయాలని సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చండూరు ఎంపీడీవో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం సూపరింటెండెట్ కు నరసింహకు వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నాంపల్లి శంకర్, ఉపాధ్యక్షులువెంకటాచారి, బిక్షమయ్య, దాసరి కృష్ణయ్య,నాగిళ్ళ లక్ష్మయ్య, నాగేష్, రాములు,నారపాక యాదయ్య, రాజు,సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,



పెండింగ్ వేతనాలు ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయత్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల అధ్యక్షుడు పల్లేటి హరికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాంపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించి మండల పంచాయతీ అధికారికి సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యవర్గ సభ్యులు అబనబోయిన వెంకటయ్య, బుషిపాక వెంకటయ్య, ఎల్లయ్య,అంజయ్య, సైదమ్మ రాములు అరుణ, తదితరులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట

ఉపాధిహామీ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-అర్వపల్లి

మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఉపాధి హామీ పనులలో భాగంగా ల్యాండ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు కింద పనులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పనులను సక్రమంగా నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట ఉపాధి హామీ కూలీలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . కూలీలకు అందుబాటులో తాగునీటిని ఓ ఆర్ ఎస్ పా కెట్లను అందజేయాలన్నారు. ఆయన వెంట ఎంపీ ఓ గోపి పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

టీపీసీసీ కార్యదర్శి అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

నవతెలంగాణ-నూతనకల్

గత దశాబ్ద కాలం నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అనునిత్యం కృషి చేసిన టీపీసీసీ కార్యదర్శి అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ టిక్కెట్ ఇవ్వాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మూడ్ మోహన్ నాయక్ ఏఐసీసీ తెలంగాణ ప్రదేశ్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను సీఎం రేవంత్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులను, శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గత రెండుసార్లు తుంగతుర్తి నియోజకవర్గం నుండి పోటీ చేసి అతి తక్కువ ఓట్లతో ఓటమికి గురైనప్పటికీ పార్టీ బలోపేతం కోసం అనునిత్యం కృషిచేసిన వారిని గుర్తించాలని కోరారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు గెలిచే సమయంలో కూడా తన ఎమ్మెల్యే టికెట్‌ను త్యాగం చేసిన వ్యక్తి అని అతని త్యాగానికి తగిన గుర్తింపు ఇచ్చి ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని కోరారు.

ప్రజాపాలనలో తీరని రైతుల కష్టాలు

- ఎండుతున్న పంటలను కాపాడుకోవడానికి రైతుల ఇబ్బందులు
- ఎస్సారెస్పీ పూర్తిస్థాయి నీటి విడుదలకు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల మహా రాస్తారోకో
- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి

నవ తెలంగాణ-ఆత్మకూరు ఎస్

ప్రజాపాలనలో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని గొప్పలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం రైతుల కష్టాలు తీర్చడంలో విఫలమైందని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి విమర్శించారు. శుక్రవారం దంతాలపల్లి రహదారిపై ఆత్మకూరు(ఎస్) మండలంలోని నంద్యాల గూడెం స్టేజి ఎస్సారెస్పీ కాలువ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో వరిగంటలు చేత పట్టుకొని గంటన్నర పాటు భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పంట పొలాలు కాపాడటానికి పూర్తిస్థాయిలో ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటి విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. చివరి భూములకు నీళ్లు అందకపోవడంతో రైతులు వేసిన పంట పొలాలు పూర్తిస్థాయిలో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిపోతున్న పంట పొలాలను రక్షించుకోవడానికి రైతులు నానా తంటాలు పడుతున్నారని



అన్నారు. ప్రతి మండలం నుండి సుమారు 700 నుండి 1000 ఎకరాల వరకు పంట పొలాలు ఎండిపోయి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. వరి పొలాలు పొట్ట దశలో ఉండి పంట చేతికొచ్చే సందర్భంలో నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే రైతుల గుండెలు తరుక్కుపోతున్నాయని తెలిపారు. ఒకపక్క భూగర్భ జలాలు అడుగంటిపోయి బావులు,బోర్లలో నీళ్లు సక్రమంగా రాక మరోపక్క ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటి విడుదల లేక రైతాంగం తీవ్ర ఆందోళనలు పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఇటీవల కాలంలో రైతాంగం రోడ్ల మీదికి వచ్చి ఎస్సారె-స్పీ కాలువ ద్వారా పూర్తిస్థాయి నీళ్లు విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని ధర్నాలు రాసారోకోలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం గానీ ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులుగాని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. సూర్యాపేట జిల్లాలో ఉన్నటువంటి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి నీటి విడుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గంలోని మండలాలకు నీటి విడుదల లేక రైతాంగం సతమతం అవుతున్నారని వెంటనే అధికార పార్టీ శాసనసభ్యులు చొరవ తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ నీటిపారుదల శాఖ అధికారులు నీటి విడుదల కోసం ప్రణాళిక రూపొందించి రైతుల పంట పొలాలు కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంట పొలాలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో సర్వే నిర్వహించి ప్రతి ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు అవిరే అప్పయ్య నాయకులు గుండు చిన్న లింగయ్య, రాచకొండ సైదులు, మూల విజయ రెడ్డి, రైతులు గుండు వెంకన్న, గుండు రమేష్ ,రామయ్య, ముదిరెడ్డి జానకి రెడ్డి ,కంచర్ల ఉపేందర్ రెడ్డి, గుగులోతు నాగు, బానోతు లింగయ్య, ఆవుల గురవయ్య ,నంద్యాల నరేష్ రెడ్డి ,నంద్యాల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మిర్చి యార్డులో ప్రెస్‌క్లబ్ భవనాన్ని నిర్మించాలి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల పాత మిర్చి యార్డులో అన్ని సౌకర్యాలతో కూడిన పక్క జర్నలిస్టు భవనాన్ని నిర్మించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి కమిటీ సభ్యులకు కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు అన్ని జిల్లా కలెక్టర్ లకు ఆర్డీఓలకు అంబేద్కర్ విగ్రహాలకు గాంధీ విగ్రహాలకు తెలంగాణ తల్లి విగ్రహాలకు వినతి పత్రం ఇచ్చే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ముఖ్యంగా జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ భవనాలు లేక చెట్ల కింద టీ స్టాలలో హోటలలో ప్రైవేట్ భవనాల కింద గడపాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్కింగ్ లో ఉన్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు,హెల్త్ కార్డులు, పోలీసు భరోసా కార్డులు,ఇంటి స్థలాలు లేదా పక్క ఇంటి నిర్మాణాలు చేపట్టి ఇవ్వాలని యాదగిరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సోషల్ మీడియా ఇన్చార్జి ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు, సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి రవి, సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి తిరుపతి శ్రీనివాస్ సూర్యాపేట జిల్లా కోశాధికారి లంకె పల్లి రమేష్ పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు పడిశాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా ఎస్పీగా కె.నరసింహ

నవ తెలంగాణ-సూర్యాపేట



జిల్లా ఎస్పీగా కె.నరసింహను నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న సన్ ప్రీత్ సింగ్ డీఐజీగా ప్రమోషన్ రావడంతో వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా బదిలీ అయ్యారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు, డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఎంతో కృషి చేశారు.కాగా బదిలీపై వచ్చిన నర్సింహా నల్లగొండ జిల్లా మునుగోడు వాస్తవ్యులు. ఆయన గతంలో గవర్నర్ తమిళసై దగ్గర ఓఎస్డీగా పనిచేశారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ-మఠంపల్లి



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో జ ర ు గ ు త ు న్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం ఆర్డిఓ శ్రీనివాసులు పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని విద్యార్థులు ఎటువంటి ఆందోళన గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. వారివెంట మంగా రాథోడ్ తదితరులు ఉన్నారు.

శ్రీనిధి మొండి బకాయిలను రికవరీ చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలో 15 సంఘబంధాలలో పేరుకుపోయిన శ్రీనిధి మొండి బకాయిలను ఈ నెల చివరి వరకు 100 శాతం రికవరీ చేయాలని బ్యాంకు లింకేజీ బిపియం జి రత్తయ్య అన్నారు. శుక్రవారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలో నిర్వహించిన వివోఏ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంఘం బయట ఉన్న మహిళలను గుర్తించి సంఘంలో చేర్చాలని బ్యాంకు లింకేజీ సీఐఎఫ్‌లో మొండి బకాయిలను వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అజయ్ నాయక్, శ్రీనిధి మేనేజర్ జ్యోతి, సిసి శైలజ, మండల అధ్యక్షురాలు వి మంజుల, కార్యదర్శి బి నాగమణి, శ్రీను, విజయ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ తనిఖీ



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆర్డిఓ ఆర్.వేణుమాధవ్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. దుబ్బతండ గ్రామపంచాయతీకి వెళ్లారు. అక్కడ ఎంపీడీవోతో ఇండ్ల సమాచారం తెలుసుకున్నారు. ఈ నెల చివరి వరకు న్ని ఇండ్లు గ్రౌండ్ కావాలని సూచించారు. తదుపరి జెడ్‌పిహెచ్‌ఎస్ టీచర్స్ అటెండెన్స్‌ని, మధ్యాహ్నభోజన మెనూని పరిశీలించారు. టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ దృష్టిలో ఉంచుకొని స్టడీ మీద ఫోకస్ చేయాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లాలు, ఎంపీడీవో వెంకటేశ్వరావు, ఎమ్మార్వో రంజిత్ కుమార్, ఏఆర్ఐ అజీజా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-అర్వపల్లి



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు పరీక్షలు నిర్వహించి డాక్టర్ భూక్యా నగేష్ నాయక్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. జాగ్రత్తల గురించి, సహజ కాన్పు ద్వారా కలిగే ప్రయోజనం వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయితే వారికి అందే లబ్ధి గురించి వివరించారు. క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత పరీక్షలు, ఉచిత మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, సూపర్ వైజర్ లలిత, నర్సింగ్ ఆఫీసర్ బోడ సునిత, చొక్కయ్య గర్భిణీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

11న రవన్న వర్ధంతి

నవతెలంగాణ-మోతే

ఈ నెల 11న ఖమ్మంలో నిర్వహించనున్న రాయల్ సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి కార్యక్రమానికి సానుభూతిపరులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని మేకలపాటి తండా గోల్ తండా ఉషనాబాద రావి పహాడ్ కూడలి గ్రామాలలో సంబంధిత పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమాజానికి సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమ్ము వెంకన్న వీరాచారి పతి వస్త్రం ఈ లింగయ్య ఉప్పలయ్య ఎలమంచి ఏ ఎల్లయ్య బుజ్జి గుమ్మి పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలలో.. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడినప్పుడే చరిత్రను మార్చిన వారు అవుతారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు.శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురష్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా మహిళమణులకు, జిల్లా మహిళా అధికారులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళా దినోత్సవం అంటే ముందుగా గుర్తొచ్చేది అమ్మ అని, అమ్మను స్మరించుకోవడం చాలా ఆనందంగా ఉందని, మహిళా శక్తి గురించి మాటలు, పాటలు, పద్యాల రూపంలో చెప్పటం చాలా ఎమోషనల్ ఉన్నదని ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ అమ్మను గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ రోజుల్లో మహిళలు అని రంగాలలో ముందు ఉన్నారన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న వేధింపుల పట్ల ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్స్, సఖి కేంద్రాలను ఏర్పాటు చేయనైనదని, ఆడ పిల్లలకు చదువుకొనుటకు మోడల్ స్కూల్స్, కేజీబీవి స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయనైనదని, ఉద్యోగం చేయు మహిళలకు వర్కింగ్ ఉమెన్ హాస్టల్ హాస్టల్స్ ఉన్నాయని ఉద్యోగం చేయు మహిళలకు మెటర్నిటీ సెలవులు కల్పించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. మంచి ఆలోచన వలన మంచి మాటలు, మంచి



నడవడిక, మంచి వ్యక్తిత్వం, మంచి గుణం, మంచి చర్యలు ఉంటాయని దీనిని అందరూ అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. నేటి మహిళా దినోత్సవం థీమ్ "మహిళలకి అలాగే బాలికలందరికి హక్కులు, సమానత్వం, సాధికారిత"ను సాధించుటకు థీమ్ పై ఏర్పాటు చేసిన సిగ్నేచర్ క్యాంపెయిన్ పై జిల్లా కలెక్టర్, అధికారులు సంతకం చేశారు. తదుపరి మహిళా అధికారులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అలాగే మహిళలకి నిర్వహించిన ఆటలపోటీలలో గెలిచిన సిబ్బందికి బహుమతులు ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి శాఖ అధికారి నరసింహారావు, షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి కే లత, పిడి మెప్మా అధికారిని వై. రేణుక దేవి, టౌన్ ప్లానింగ్ అధికారిని వి .మాధవి, జిల్లా లీగల్ కౌన్సిల్ అడ్వకేట్ వాణి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ కే. మాధవి, జిల్లా వైద్యాధికారి కోటాచలం తదితరులు పాల్గొన్నారు.

టన్నెల్ ప్రమాద ఘటన బాధ్యులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-గరిడేపల్లి

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ అనుబంధ సంస్థ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కవితకు వినతిపత్రం అందజేశారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. టన్నెల్‌లో పనిచేసేందుకు ఉత్తర ప్రదేశ్, పంజాబ్, జార్ఖండ్, జమ్మూకాశ్మీర్ తదితర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు ఇక్కడకు వచ్చారని ఆయన తెలిపారు. చనిపోయిన వారిలో ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులైనప్పటికీ వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందజేసి ఆదుకోవాలని ఆయన కోరారు. ఇకముందు ఎస్ఎల్బీసీ పండ్లు చేపట్టే విషయంలో అంతర్జాతీయ సాంకేతికతను ఉపయోగించి కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకొని మిగిలిన 14 కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని పూర్తిచేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎన్ నరహరి, ఉపాధ్యక్షులు వెంకన్న, పొనుగోడు గ్రామ అధ్యక్షులు ఎస్.కె సైదా, హుస్సేన్, అబ్బిరెడ్డిగూడెం గ్రామ కన్వీనర్ వెంకన్న, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కల్మలచెరువులో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-గరిడేపల్లి



మండలంలోని కల్మలచెరువు గ్రామంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కుక్కునూరి శంకరయ్య జానకమ్మ ల జ్ఞాపకార్థం కల్మల చెరువు గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో సూర్యాపేట జమ్మిగడ్డలోని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామంలోని 120 మంది బాధితులను పరీక్షించి అవసరమైన కంటి అద్దాలను అందజేశారు. 30 మందిని కంటి ఆపరేషన్ కోసం సూర్యాపేట లైన్స్ క్లబ్ వారి వాహనంలో తీసుకెళ్లారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ వైద్య సిబ్బంది, కల్మల్ చెరువు మాజీ సర్పంచ్ కుక్కునూరు అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు మంగ్తా నాయక్, సైదిరెడ్డి, గ్రామస్తులు కుక్కునూరు గోవర్ధన్, బచ్చలకూరి నాగ శేఖర్, బచ్చలకూరి శ్రీను, అనంత కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

10 నుండి సీపీఐ(ఎం) పోరుబాట

- వేసవిలో సాగు, తాగు నీరు అందించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-కోదాడ టౌన్



పాలకవర్గాలు తన ఎన్నికల వాగ్దానంలో ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 26 వరకు పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం కోదాడ సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క వాగ్దానం కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. ప్రజాపాలన పేరుతో ప్రచార ఆర్భాటమే తప్ప ప్రజలకు ఒరిగింది ఏమి లేదని ఎద్దేవా చేశారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల సాధనకై మార్చి 10వ తేదీ నుండి 15వరకు గ్రామాల్లో సర్వేలు నిర్వహిస్తామన్నారు. స్థానికంగా పంచాయతీ కార్యదర్శులకు వ్యక్తిగత సామూహిక సమస్యలపై మెమోరండల్ అందజేస్తామని, మార్చి 17, 18 తేదీల్లో అన్ని తహసీల్దార్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. అంతిమంగా మార్చి 26వ తేదీన వేలాది మందిచే సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి చేస్తున్నట్లు రాములు తెలిపారు ఈ పోరుబాటలో ప్రజలు వేలాదిగా పాల్గొని తమ సమస్యల సాధన కోసం ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. యొక్క విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జుట్టు కొండ బసవయ్య, కోదాడ పట్టణ కార్యదర్శి మిట్ట కడుపున ముత్యాలు, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, మహిళా సంఘం నాయకురాలు కుక్కడపు నళిని, పట్టణ నాయకులు దాసరి శ్రీను పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా కొప్పుల వేణారెడ్డి

వైస్ చైర్మెన్‌గా గట్టు శ్రీనివాస్



వేణారెడ్డి



శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణలోనే అతి పెద్ద వ్యవసాయ మార్కెట్‌గా పేరుగాంచిన సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల వేణారెడ్డి నియమితులయ్యారు. అదేవిధంగా సూర్యాపేట మండలానికి చెందిన సీనియర్ నాయకుడు గట్టు శ్రీనివాస్‌కు వైస్ చైర్మెన్ పదవి దక్కింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ అధికార ప్రతినిధి ఎం.రఘునందన్ రావు, ఏపిసి, కార్యదర్శి, వ్యవసాయ సహకార శాఖ ద్వారా నియామక ఉత్తర్వులు విడుదలయ్యాయి. దీంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సాహాలతో సోషల్ మీడియాలో వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ హల్ చల్ చేస్తున్నారు. అదేవిధంగా డైరెక్టర్లుగా ధారవత్ వెంకన్ననాయక్, దశరి తిరుమల రావు, నక్కినేని బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, గోపాగాని పెద్ద వెంకన్న,దామోదర్ రెడ్డి, ఆర్తి కేశవయ్య, గోగుల పద్మ, చిన్నోయి నరసింహ చారి, షేక్ అబ్దుల్ కరీమ్,వుప్పల సత్యనారాయణ, మడుగుల నవీన్ కుమార్ లతో పాటు మార్కెట్ చైర్మెన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, సూర్యాపేట సహాయ వ్యవసాయ అధికారి,సూర్యాపేట మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ లు సభ్యులుగా ఉంటారు.

విద్యార్థులు తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

విద్యార్థులు కష్టపడి చదివి తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న కలలను నెరవేర్చాలని ఐపీఎల్ క్రీడాకారుడు బండారు అయ్యప్ప అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా అంతకుముందు సనా కాలేజీ విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం బండారు అయ్యప్పను శాలువా పూలబొకెతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎండి నౌమన్, ప్రిన్సిపాల్ నాగ ప్రసాద్, క్రికెట్ క్రీడాకారుడు లాజర్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల హక్కులపై సమరశీల పోరాటాలు

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు

నవతెలంగాణ-చింతలపాలెం

గ్రామపంచాయతీ కార్మికుల హక్కులపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు అన్నారు. ఉమ్మడి మేళ్లచెరువు మండల కేంద్రంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో



భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ధర్నా చేసి, ఎంపీడీఓ ఖాజ అబ్బర్ అలీకి మెమోరాండం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చాలీ సాలని వేతనాలతో కుటుంబాలు గడవక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సాదు వెంకన్న, కేసరి సైదులు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎం. అశోక్, జనగా వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, కొండలరావు, శ్రీను, ఎం సైదులు, ఉప్పలమ్మ, భూలక్ష్మి, కుమారి, ఆనంద్, వెంకటేశ్వర్లు, గోవిందరాజు, పద్మ, మరియమ్మ రాణి, అనిత, నాగేంద్రమ్మ, సైదా మోష, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లావణ్యకు వినతిపత్రం అందించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలల కాలం అవుతున్నా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తారని చెప్పి నేటికి పరిష్కరించలేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ అసానిమియా గ్రామ పంచాయతీ కార్మికులు వెంకటరెడ్డి, అలవాల కొండలు, చలికంటి శ్రీను, పారుపల్లి నవీన్, అంజయ్య, షేక్ గౌస్, సత్తయ్య, తురక నాగేశ్వరరావు, భూపాల్, గోపులు, సురభి వెంకటేశ్వర్లు, రత్నం పాల్గొన్నారు.

మఠంపల్లి: వేతనాల బకాయిల చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో సంఘం జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రనిమియా, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య పాండు నాయక్‌లు మాట్లాడుతూ ఐదు నెలల వేతనాలు రాక కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. కార్మికులతో వెట్టి చేయించుకొని వేతనాలు చెల్లించకపోవడం సరి అయింది కాదన్నారు. వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భూక్యా సైదా నాయక్, వీరస్వామి అంజయ్య, రవి, మైసయ్య, గురువారెడ్డి, సంతోషి, కోటేశ్వరిదేవదానం పాల్గొన్నారు.



గరిడేపల్లి: పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కే.యాకూబ్ ఆరోపించారు. పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫలమైందని తెలిపారు. అనంతరం ఎంపీడీవో సరోజకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పిట్ట సైదులు, మరియమ్మ, వెంకటరెడ్డి, దామోదర్, రాజు, చారి, సిద్దయ్య, కత్తి పరశు రాం, వెంకటరత్నం, శ్రీను, ముత్తయ్య ఇసాక్, గంగరాజు, హరికృష్ణ, నర్సిరెడ్డి, వెంకన్న, సైదులు, సీతమ్మ, మల్లయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

మునగాల: జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం గ్రామపంచాయతీ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర స్వరాజ్యం మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ లో ఉన్న వే తనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున వాటిని దృష్టిలో పె ట్టుకుని కార్మికులకు పనిలో వెసు లుబాటు కల్పించి ఒక్క పూట ప నులను అమలు చేయాలని కోరా రు.ఈ కార్యక్రమంలో గ్రామపం చాయతీ ఎంప్లాయి సెండ్ వర్క ర్స్ యూనియన్ నాయకులు బం డారు గురవమ్మ ,యల్ నాగార్జు న, ఎం వెంకన్న, పి నరసయ్య, ఎం ముత్తయ్య, డి రవి,బి సైదులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | మార్చి 08, 2025 | www.navatelangana.com

ఐలూ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-భువనగిరి

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐలూ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో వ్యాసరచన పోటీ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు -పరిష్కార మార్గాలు అనే అంశంపై నిర్వహించడం జరుగుతుందని ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా న్యాయవాదులు, మహిళా ఉద్యోగులు ఈ అంశంపై వ్యాసాన్ని రాసి యాదాద్రి భువనగిరి జిల్లా ఐలూ నాయకులు బొల్లేపల్లి కుమార్, చింతల రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు కిషన్, ఎండి నిహాల్‌లకు ఈనెల 10 వ తేది సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు వ్యాసరచనలో గెలుపొందిన వారికి పాల్గొన్న వారందరికీ బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.వివరాలకు 9848154535,9666567321,9948781771కు సంప్రదించాలని కోరారు.

మహిళా దినోత్సవాన్ని జరుపుకున్న విద్యుత్ మహిళా ఉద్యోగులు

నవతెలంగాణ-భువనగిరి

మహిళా దినోత్సవం పురస్కరించుకొని సావిత్రిబాయిఫూలే చిత్రపటానికి విద్యుత్ మహిళా ఉద్యోగులు పూలమాలలేసి నివాళులర్పించారు. ఆటల,పాటల పోటీలు నిర్వహించారు.కార్యక్రమానికి కన్స్ట్రక్షన్ ఏడీఈ సంధ్య, ట్రాన్స్‌కో ఏఈ సుగుణ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు బహుమతులను అందజేశారు.



మహిళా ఉద్యోగులు అన్నింటిలో ముందుండాలని, పని విషయంలో చురుకుగా రాణించాలన్నారు.పురుషులతో సమానంగా పనిచేసి మహిళల సత్తాను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ జీపీకార్మికులు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి మాట్లాడారు.జీపీ కార్మికులకు గత 6,7 నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో అప్పులు చేసి కుటుంబాలను పోషిస్తూ ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆన్‌లైన్‌లో పేర్లు ఉన్నవారికి జీతాలు చెల్లించి లేనివరికి చెల్లించకపోవడం సరికాదన్నారు.అందరి కార్మికుల పేర్లను ఆన్‌లైన్‌లో చేర్చాలన్నారు. ఆన్‌లైన్‌లో పేర్లు లేని కార్మికులకు జీపీ



మోటకొండూరులో..

నిధుల నుంచి చెల్లించాలన్నారు.జీపీ కార్మికులందరికీ బీమా సౌకర్యం కల్పించాలని ఉన్నా పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రతి కార్మికునికి రూ.10లక్షల ప్రమాదబీమా సౌకర్యం కల్పిస్తూ బీమా డబ్బులను ప్రభుత్వమే చెల్లించాలన్నారు.ప్రతినెలా జీతం డబ్బులతో పాటు సబ్బులు,నూనెలు చెల్లించాలన్నారు.పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో ప్రమోద్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ముత్యాల చంద్రకాంత్,వీరస్వామి,



బొమ్మలరామారంలో..

సైదులు,శోభ, సుగుణ,గాలమ్మ, లక్ష్మమ్మ,సుశీల, సాలమ్మతులసి,సుజాత, భాగ్యమ్మ, సుశీల,పద్మ, విజయ, రవి,గోటియా, శోభ,బుజ్జి,మంగ్యా,యాదమ్మ,బుచ్చమ్మ, వంశీ,బద్దు పాల్గొన్నారు.

బొమ్మలరామారం :గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.సీఐటీయ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు.గ్రామాల్లో అపరిశుభ్రంగా ఉన్న గ్రామాలను శుభ్రం చేసి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న గ్రామపంచాయతీ కార్మిక సమస్యలను ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు.తాము అధికారులకు వస్తే గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు కార్మిక చట్టాలు సౌకర్యాలు కల్పిస్తామని సమస్యలు పరిష్కరిస్తామని అనేక మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న నేటికీ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని విమర్శించారు.పెండింగ్ వేతనాలు, బట్టలు, చెప్పులు, నూనెలు, పనిముట్లు లాంటి సౌకర్యాలు కల్పించాలని లేదంటే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యాకలశ్రీశైలం, గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షులు శ్రీపతి బాలరాజు, నాయకులు లక్ష్మీకాంతం, సత్తయ్య, బాలయ్య,యాదగిరి,మైసయ్య లక్ష్మమ్మ, బాలమ్మ, పెంటమ్మ, సుగుణమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు.ధర్నా అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు,ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, పాశం బాలయ్య, నాయకులు సిల్వర్ రమేష్, బోనాల పోశయ్య ,మార్కండేయ రామారావు, శ్రీరామ్, కొమ్ము మల్లేష్, జక్కి సాయిలు, శాంతమ్మ, గంగమ్మసూరమ్మ, మైసమ్మ ,శోభ, అందాలు, భాస్కర్, లింగం పాల్గొన్నారు.

మోటకొండూరు: గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు సకాలంలో అందించాలని వేసవికాలంలో పని ప్రదేశాలలో తగిన వసతులు కలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతిరెడ్డి డిమాండ్ చేశారు.మోటకొండూరు మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలో పనులు చేస్తున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలను



బీబీనగర్‌లో..

సకాలంలో అందించి వేసవికాలంలో పని ప్రదేశంలో తగిన వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ ఎంపీడీవో ఆఫీసులో ఎంపీఓ చంద్రశేఖర్‌కుపలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంపాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోసంగి పరమేష్ ,బోగారం వీరస్వామి,ఉపాధ్యక్షులు కాసగళ్ల రవి, ఆడెపు ఇస్తారి, బుగ్గ శ్రీశైలం, భువనగిరి వెంకటయ్య,వంగపల్లిబాబు,బొట్లమైసయ్య,మునెమ్మ,బొట్లవె



సంస్థాన్‌నారాయణపురంలో..

ంకటయ్య,ఆడెపు శ్రీధర్, బొట్లలలిత ,లక్ష్మీనరసింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

నవతెలంగాణ-భువనగిరి



రోటరీ క్లబ్ భువనగిరి ఆర్‌వీఎం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.అధ్యక్షులు కరిపే నర్సింహారావు, ఎంపాల బుచ్చిరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో ఏర్పాటుచేసిన వైద్య సదుపాయాలు జనరల్ మెడిసిన్, గైనకాలజీ, జనరల్ సర్జన్,ఈఎన్‌టీ,ఆప్తమాలజిస్ట్, రక్తపరీక్షలు, ఈసీజీ నిర్వహించారు. సుమారు225 మంది రోగులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కుచి పట్ల సత్యనారాయణరెడ్డి,దేవేంద్రాచారి,కోశాధికారి కోక్కలకొండ నిమ్మయ్య, పీస్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శెట్టిబాలయ్యయాదవ్, బండారు శ్రీనివాసరావు, ఎన్నికల అధ్యక్షులు పలుగుల ఆగేశ్వరరావు, తాటిపల్లి రవీందర్, డాక్టర్లు సాయిపల్లవి, సునీత, ప్రవళిక, ప్రాణవి,ఆర్వీఎం ఆస్పత్రి మేనేజర్ మంచినీళ్ళ లక్ష్మణ్, చిన్నలక్ష్మణ్, గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రి మాధవరెడ్డి ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

మాజీ హోం శాఖ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రిగా పనిచేసు భువనగిరి ప్రాంతానికి ఎన్నో సేవలు చేశారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వడపర్తి గ్రామంలో మాధవరెడ్డి స్మారకఘాటు వద్ద మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్ ఎలిమినేట సందీప్‌రెడ్డితో కలిసి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాధవరెడ్డి భువనగిరి సమితి ప్రెసిడెంట్ నుండి శాసనసభ్యులు మరియు మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హోం మంత్రిగా ఈ యొక్క ప్రాంతం నుండి వారు భువనగిరి ప్రజలకు ఎన్నో సేవలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్లు ఎనబోయిన ఆంజనేయులు,పెంటనర్సింహ, మాజీఎంపీపీ అతికం లక్ష్మీనారాయణగౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షు,కార్యదర్శి,ఏవి కిరణ్, శ్రీనివాస్‌రెడ్డి, పగిడిమర్రి వీరేశం,ఇక్బాల్ చౌదరి, ఇటబోయినగోపాల్, తాడూరి భిక్షపతి,సామ రాజేందర్‌రెడ్డి,యటకుమార్, వల్లపు విజయ్, దొప్పవెంకటేశ్, దండబోయిన్ బాలరాజు,మాటూరి ఆంజనేయులు,మోతే మనోహర్, ఇఫ్రాన్,కట్కూరి నరేష్, బచ్చు వెంకటేశ్ పాల్గొన్నారు.



బీబీనగర్: మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 25 వర్ధంతి వేడుకలను మండలకేంద్రంలో టీడీపీ సీనియర్ నాయకులు కాసుల సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీబీనగర్ చెరువు కట్ట వద్ద ఉన్న మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల అశోక్, నరసింహ, ఎర్రోళ్ల కృష్ణ,పెంచికలవెంకటేష్, కావాలి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురం ప్రాజెక్టు నీటి విడుదలపై చర్చించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని జల సౌధలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి బస్వాపురం ప్రాజెక్టు నీటి విడుదలపై, బసవపురం ప్రాజెక్టు భూనిర్వాసితుల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ నిధుల విడుదలపై శుక్రవారం చర్చించారు.మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే నిధులు విడుదల కానున్నట్టు తెలిపారు. అనంతరం ఇరిగేషన్‌శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో మంత్రితో కలిసి పాల్గొన్నట్లు తెలిపారు.

ఇస్కిల్ల గ్రామంలో మెగా పశు వైద్యశిబిరం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇస్కిల్ల గ్రామంలో జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం మెగా పశు వైద్య శిబిరాన్ని పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కృతిమ గర్భధారణ ద్వారా జన్మించిన మేలుజాతి దూడలను ప్రదర్శించి, వాటికి నట్టల నివారణ మందులు తాగించారు. ఎదకురాని 46 పాడి పశువులకు పరీక్షించి చికిత్స చేశారు. 49 ఆవులకు(తెల్ల పశువులకు) చర్మం ముద్ద వ్యాధి నివారణా టీకాలను వేశారు. 347 పశువులకు, 4150 గొర్రెల మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు.జిల్లా పశు వైద్యాధి డాక్టర్ పి. జానయ్య మాట్లాడుతూ రైతులంతా సకాలంలో పాడి పశువులకు చూడి పరీక్షలు సకాలంలో చేయించుకుని గర్భకోష వ్యాధులకు చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుగణానాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్.రాజశేఖర్, జిల్లా సహాయ సంచాలకులు చాప్టర్ శ్రీనివాస్, ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ డి.ఇందిర, రైతులు గన్నేబోయిన విజయభాస్కర్, మేడబోయిన శ్రీనివాస్, పశు వైద్య సిబ్బంది, గోపాల మిత్రలు, పాడిరైతులు, తదితరులు పాల్గొన్నారు.



పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

లయన్స్ క్లబ్ రామన్నపేట ఆధ్వర్యంలో శుక్రవారం జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్, రామన్నపేట జెడ్పీహెచ్ఎస్, ఎల్లంకి హై స్కూల్, జెడ్పీహెచ్ఎస్ సిరిపురం, దుబ్బాక, ఎన్నారం, కుమ్మయిగూడెం, కక్కిరేణి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు గుండపనేని వెంకటేశ్వరరావు, గుర్రం ఇంద్రసేనారెడ్డి సమకూర్చిన ఎగ్జామ్ ప్యాడ్స్, ఎగ్జామ్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ గవ్వ జ్యోతి, చార్టర్ ప్రెసిడెంట్ లయన్ యాపాల కృష్ణారెడ్డి, అధ్యక్షులు గుర్రం ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శి బోయ గాలయ్య, కోశాధికారి డాక్టర్ వనకంటి భాస్కర రావు, ఎక్స్ జెడ్‌సీలు గుత్తా నర్సిరెడ్డి, బొడ్డు వెంకటేశం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బీబీనగర్ ఎయిమ్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ

నవతెలంగాణ-బీబీనగర్

యాదాద్రి భువనగిరి జిల్లాలో బీబీనగర్ కేంద్రంగా ఉన్న ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, బీబీనగర్ (ఎయిమ్స్, బీబీనగర్)ను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్ అవుట్ పేషెంట్లు ఎంతమంది వస్తున్నారు? వాళ్లకు ఎటువంటి ట్రీట్మెంట్ అందుతుంది, అవసరమైన పేషెంట్లకు ఆపరేషన్లు చేస్తున్నారు లేదా అని ఆరా తీశారు. క్యూ లైన్‌లో నిల్చున్న ప్రతి పేషెంట్‌ను పలకరించారు.డాక్టర్లు సమయానికి వస్తున్నారా, అని ఎక్యుప్‌మెంట్స్ ఉన్నాయా?సౌకర్యాలు ఎలా ఉన్నాయి? అడిగి తెలుసుకున్నారు. ఎయిమ్స్‌లో సిబ్బంది నియామకం జరుగుతుందా? జరిగితే ఏ ప్రాతిపదికన జరుగుతుంది, దీనిని ఏ ఏజెన్సీ నిర్వహిస్తున్నది, దీనిలో లోకల్ వాళ్లకు ఎంత వరకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విషయాలను ఆరా తీశారు. సిబ్బంది నియామకంలో అవకతవకలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అలాంటివి జరగకుండా పారదర్శకంగా ఉండాలని కోరారు. మిగతా సివిల్‌వర్క్స్ ఎంత వరకు పూర్తి అయ్యింది, పూర్తి కాకా పోతే ఎప్పటి వరకు పూర్తి అవుతుంది, పేషెంట్‌లకు అని సౌకర్యాలతో బిల్డింగ్‌లు అందుబాటులోకి ఎప్పుడు వస్తాయని అడిగారు. బిల్డింగ్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేస్తామని, గతంలో చెప్పిన వాయిదాలు దాటిపోయాయనిగుర్తు చేస్తూ



త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్‌భాటియా, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్‌అరోరా, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విపిన్‌వర్గీస్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షాకేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణను కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును కలియ దిరిగి పరిశీలించారు. విద్యార్థులు భయం ఆందోళన చెందకుండా ప్రశాంత



వాతావరణంలో పరీక్ష రాయాలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎంతమంది హాజరయ్యారని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షాకేంద్రాలలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో మందులను పరిశీలించారు.పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించి, పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశితప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తు న్నందున కలెక్టర్ వారిని అభినందించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

మహిళలు ఎదిగితేనే సమాజాభివృద్ధి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హాజరై, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి, కలెక్టరేట్ ఏఓ జగన్మోహన్ ప్రసాద్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల పాత్ర చాలా ముఖ్యమైనదని, మహిళలకు పెద్దపీట వేస్తుందని,మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో ముందున్నారన్నారు. మన జిల్లాలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి కలెక్టర్‌కి విధుల పట్ల సహకారం అందించాలన్నారు.కృత్రిమ మేధస్సు, డిజిటల్ రంగాలలో మరింత ప్రోత్సాహం అవసరమని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి, 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన మహిళ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి కలెక్టరేట్‌లో రోజు పారిశుధ్యం చేస్తున్న మహిళా సిబ్బందిని కలెక్టర్ ఈ



సందర్భంగా శాలువాతో సన్మానించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, టీజీఓ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ ప్రసాద్, టీజీఓ జనరల్ సెక్రెటరీ కవిత, సెక్రెటరీ ఖదీర్, నాన్ గెజిటెడ్ ట్రెజరర్ శ్రీకాంత్, శ్రీనివాస్, చైతన్య, జిల్లా కోశాధికారి సంపూర్ణ, జిల్లా అధికారులు, అన్ని శాఖల మహిళలు పాల్గొన్నారు.

మూడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఆడేపు కిష్టయ్య ఇంటికి పోలీసులు వెళ్లగా అనుమానాస్పదరీతిలో వ్యక్తిని పట్టుకున్నారు. వారి పేర్లు గుగులోతు బుజ్జి తుర్కపల్లి మండలం బిల్యానాయక్‌తండా వీరు రోజువారీగా ఇదే దిన చర్యగా పనిచేస్తు కోళ్ల ఫారాలకు అధిక ధరలకు బియ్యాన్ని సుమారు 3 క్వింటాళ్ల 10 బస్తాలు బియ్యాన్ని అడేపు భిక్షపతి ఇంటి దగ్గర పడేశారు.ఈ సందర్భంగా ఎస్సై నాగుల ఉపేందర్ సుమోటోగా కేసు నమోదు చేశారు.

టాలెంట్ టెస్టును విజయవంతం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 9న చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ మండలకమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న జిల్లాస్థాయి టాలెంట్ టెస్టును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు దాసరి ప్రకాశ్, తీగుళ్ల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం మండల ఉపాధ్యక్షులు రుద్రగోని మధు, దోనూరి శ్రావణ్, నాయకులు సాతిరి మనోజ్, వరుణ్, సాగర్, రాము పాల్గొన్నారు.



'కృష్ణవేణి'లో విద్యార్థుల మాతృమూర్తులకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మాతృమూర్తులను పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రఘు అఖిల, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. మహిళలకు ఇచ్చిన గుర్తింపుకు విద్యార్థుల మాతృ మూర్తులు ఎంతగానో సంతోషించారు.



ఎండిన పంట పొలాలను పరిశీలించనున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి.

భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి భువనగిరి మండలంలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించడానికి శనివారం పర్యటించనున్నారు. భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామం నుండి శనివారం ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే పర్యటన మొదలవుతుంది అనంతరం వడపర్తి, మన్నే వారి పంపు, చందుపట్ల, బండ సోమవారం, గౌస్ నగర్, ఎర్రంబెల్లి నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడనున్నారు.

మహిళలు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట



రాజ్యాంగం మహిళలకు ప్రత్యేక హక్కులను ప్రసాదించిందని వాటిని మహిళాలోకం సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం ఉషశ్రీ, జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పరిష్కరించుకొని శుక్రవారం స్థానిక కోర్టుఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్న మరింతగా రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ మజీద్, సీనియర్ న్యాయవాదులు జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంత్ గౌడ్, కేమ రామదాసు, పరాంకుశం అశోక్ కుమార్, నకిరే కంటి మొగులయ్య, మామిడి వెంకట్ రెడ్డి, యాదాసు యాదయ్య జినుకల సాయిరాం, అమానుల్లా ఖాన్, దంతూరి సత్తయ్య సుక్క శ్రవణ్ కుమార్, నోముల స్వామి, నూతి రమేష్, కోర్టు సూపరింటెండెంట్లు, సిబ్బంది, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి కూలీలకు అన్ని సౌకర్యాలూ కల్పించాలి

నవతెలంగాణ-రామన్నపేట

వేసవికాలం అయినందున ఎండల తీవ్రత పెరుగుతున్నందున కూలీలకు తాగునీరు, నీడ కొరకు షేడ్, ప్రథమ చికిత్స కోసం ఫస్ట్‌ఎయిడ్ బాక్స్ వెంటనే ఏర్పాటు చేయాలని ఎంపీడీవో భూక్యా యాకుబ్‌నాయక్ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పల్లివాడ, మునిపంపుల గ్రామాలలో ఉపాధి హామీ చట్టం పనులు, నీటి నిల్వ కుంట (వాటర్ హార్వెస్టింగ్ పాండ్), నర్సరీలు, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక అమలును ఆయన పరిశీలించారు. పల్లివాడ గ్రామంలో ఉపాధి హామీ చట్టంలో భాగంగా జరుగుతున్న నీటి నిల్వ కుంట పని వద్ద కూలీలతో మాట్లాడారు. ప్రస్తుతం వేసవికాలం దృష్ట్యా కూలీలు ఉదయం తొందరగా పనికి వచ్చి ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేసి అధిక కూలి పొందాలని ఆయన సుచించారు.అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించి, ప్రైమరీ బెడ్లలో, నర్సరీలో పెరుగుతున్న మొక్కల ఎదుగుదలను పరిశీలించి, సిబ్బందిని ప్రశంసించారు.ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాహుఫ్‌అలీ, ఏపీఓ శ్రీ వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్లు సుచరిత, మధు, పంచాయతీ కార్యదర్శులు శిరీష, మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న జిజ్ఞాస సైన్స్ ఎగ్జిబిషన్

నవతెలంగాణ-గుండాల



మండలకేంద్రంలోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో శుక్రవారం జిజ్ఞాస సైన్స్ ఎగ్జిబిషన్‌ను డిప్యూటీ తహశీల్దార్ నీలిమ ప్రారంభించారు. ఈకార్యక్రమానికి హాజరైన పలువురు అతిథులు మాట్లాడుతూ జిజ్ఞాస సైన్స్‌ఎగ్జిబిషన్ విద్యార్థులకు అనేక రంగాలలో పరిశోధనల ద్వారా మానవ వికాసానికి మరియు ఆసక్తిని పెంపొందించడానికి దోహద పడతాయన్నారు.ఈ పరిశోధనల ద్వారా తక్కువఖర్చుతో మానవ వనరులను ఎలా కాపాడుకోవచ్చని తెలుస్తుందన్నారు.విద్యార్థులు వారి మేధస్సును ఉపయోగించి వివిధ రకాలైన విజ్ఞాన ప్రయోగాలు ప్రదర్శించి వాటి ఆవశ్యకత,వినియోగంపై వివరించారు.విద్యార్థులు భౌతిక,రసాయన,జీవ శాస్త్రాలలో చేసిన ప్రయోగాలు,చార్టులు చూపరులను ఆకట్టుకున్నాయి.సైన్స్ ఎగ్జిబిషన్ లో ప్రయోగాలను ప్రదర్శించిన విద్యార్థులను,కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను తిలకించిన విద్యార్థుల తల్లిదండ్రులు,అతిథులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రాము,జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు జి చంద్రకళ,కేజీబీవీ ఎస్ఓ విజయలక్ష్మి,వైస్‌ప్రిన్సిపాల్ రమేష్‌కుమార్ ఉపాధ్యాయ బృందం రమేష్, పృథ్వి, సోమన్న, మధుసూదన్, రాజేందర్, సురేష్, మహేశ్వరి, అనిత, కవిత, దశరథ, రాజేందర్, మహేష్,రాంరెడ్డి,శ్రీమన్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాధవరెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 25వ వర్ధంతిని టీడీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణకేంద్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డి కాంస్య విగ్రహానికి నాయకులు పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలుయాదవ్, మారగోని అశోక్‌గౌడ్, గుమ్మడి అంజిరెడ్డి, గోవిందాచారి, గోశిక పాండు, ముత్యాల పాపిరెడ్డి, సిలివేరు రాజు పాల్గొన్నారు.



శ్రామిక మహిళ హక్కులకోసం ఉద్యమించాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు కే.విజయలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్లో సీఐటీయూ నల్గొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు శ్రమకు తగిన ఫలితం పొంద కుండా దోపిడీకి గురవుతున్నారని అన్నారు పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలు చెందాయని ఆరోపించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో ఆశా వర్కర్ పై జరిగిన లైంగికదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని , పాల్పడిన వారిని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, అంగన్వాడి , మున్సిపల్ , పవర్ లూమ్ వివిధ రంగాలలో పనిచేస్తున్న మహిళ నాయకురాలు సరిత, ప్రమీల, ఎల్లమ్మ ,సుగుణమ్మ, శ్రీవాణి, లక్ష్మి, లావణ్య సరస్వతి సిఐటియు నాయకులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, ఆవుట రవీందర్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ పై లైంగికదాడికి పాల్పడ్డ నిందితున్ని కఠినంగా శిక్షించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

జగిత్యాలలో ఆశా వర్కర్ పై లైంగికదాడికి పాల్పడ్డ నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బాధితురాలికి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాలలో ఆశ వర్కర్ విధులు ముగించుకుని వస్తున్న సందర్భంలో లైంగికదాడికి ఒడిగట్టిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని లైంగికదాడికి పాల్పడిన నిందితునిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని ఆశా వర్కర్ కు ఇంటి స్థలంతో పాటు ఇల్లు ఇల్లు నిర్మించి బాధితురాలికి నష్టపరిహారంగా కింద ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రెండు రోజులు ముందే ఇలాంటి సంఘటనలు జరగడం మహిళలకు ఏ పాటి రక్షణ ఉందో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మునుగోడు: జగిత్యాలలో ఆశా వర్కర్ పై లైంగికదాడికి పాల్పడ్డ నిందితున కఠినంగా శిక్షించి , బాధితురాలికి న్యాయం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆశా వర్కర్స్ తో కలసి ప్రాథమికా ఆరోగ్య కేంద్రం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ కు న్యాయం చేయాలని లైంగికదాడికి పాల్పడిన నిందితునిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి నిర్మల, నాగమణి, ఏ కమల, ఎం కవిత, జె ఇందిరమ్మ, బి లక్ష్మి, ఎం ధనలక్ష్మి, ఎస్ లక్ష్మి, డి మల్లేశ్వరి, ఎస్ మమత తదితరులు ఉన్నారు.

నాంపల్లి: జగిత్యాలలో ఆశా వర్కర్ పై లైంగికదాడికి పాల్పడ్డ నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, బాధితురాలికి న్యాయం చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షురాలు రామావత్ కవిత డిమాండ్‌చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్ లకు రక్షణ కల్పించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం, మెడికల్ డిపార్ట్మెంట్ ఆమె కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ సభ్యులు కోరె లలిత, చీర్ర మమత, మండల ఉపాధ్యక్షురాలు ఏదుళ్ళ కవిత, సునీత, అరుణ ,సైదమ్మ, యాదమ్మ, అనిత ,రజిత, రేణుక , శోభ, లక్ష్మమ్మ, అండాలు , తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : జగిత్యాల జిల్లాలో ఆశా వర్కర్ పై అత్యాచారానికి పాల్పడ్డ నిందితున్ని కఠినంగా శిక్షించాలని దామరచర్ల పీహెచ్‌సీ ఎదుట ఆశా వర్కర్లు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ



సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బైరం దయానంద్ , ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ జగిత్యాలలో ఆశా వర్కర్ పైన అత్యాచారానికి పాల్పడ్డ నిందితుని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించాలని, బాధితురాలుకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. మరి ముఖ్యంగా ఆశా వర్కర్ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. అదే విధంగా మెడికల్ డిపార్ట్మెంట్ కూడా కొంత ఆదుకొని వారి కుటుంబంలో ని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల ఆశా వర్కర్స్ ,మండల కమిటీ సభ్యులు జయమ్మ, పద్మ, సుజాత, ధనమ్మ ,ఇందిరా, ఉమా, శ్రీదేవి, తులసి ,విజయ, రమణకుమారి ,నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పేదల సంక్షేమానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



రాష్ట్ర బడ్జెట్లో పట్టణ పేదల సంక్షేమానికి నిధులు పెంచాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నలగొండ ఆర్డీఓ కు పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాలలో భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని, ఉపాధిహామీ చట్టం అమలు చేయాలని రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి 2025-26 బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నల్గొండ పట్టణంలో 2013లో మామిళ్లగూడెం, గంధంవారిగూడెం, కేశరాజుపల్లి, శేషమ్మగూడెం, చర్లపల్లి, మర్రిగూడెం, అర్జాలబావి తదితర 7 గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలో విలీనం చేయడంతో ఉపాధి హామీ చట్టం రద్దు అయిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి రూ.12,000 ఇవ్వడానికి నిర్ణయించి అమలు చేస్తున్నది గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని వారే పేదలా? పట్టణాలలో భూమిలేని పేదలు పేదలుకారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే పట్టణాలలో ఉండే భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లావణ్య శ్రీవాణి, దేవిక , లింగమ్మ, ఎల్లమ్మ మధుసూదన్, సుకన్య, సునీత, ప్రమీల, జయమ్మ, అంజయ్య, సరస్వతి,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పట్టణ కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమేష్ చారి మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గురుకులాల విద్యార్థుల కోసం వివిధ సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకుని బాగా చదివి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్థానిక గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్ మదనాచారి మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి క్రమశిక్షణతో కూడిన ఉచిత విద్య కోసం స్థానికంగా ఉన్న గురుకుల జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ పూర్వ విద్యార్థి శివాజీ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులుపాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పోరుబాటను విజయవంతం చేయండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 4వ తేదీ నుండి సీపీఐ(ఎం) తలపెట్టిన ప్రజాపోరు యాత్రను విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరు మల్లేశం పిలు పునిచ్చారు. ఆలేరు మండలకేంద్రంలో శుక్రవారం ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం వడ్డేమాన్ బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రజా సమస్యల సాధన కోసంఈ నెల 4న ప్రారంభమైన సీపీఐ(ఎం) పోరుబాటను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పోరుబట సందర్భంగా ప్రతి వార్డులోని ప్రజలను కలిసిఇంటింటి సర్వే ద్వారా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. గత సాధారణ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానంగా గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం, ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, 100 పడకల ప్రభుత్వాస్పత్రి నిర్మాణం, ఆలేరు పట్టణ ప్రజలకు కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, పట్టణ నాయకులు మోరిగాడి రమేష్, సింగిల్ విండో మాజీ చైర్మెన్ మోరిగాడి చంద్రశేఖర్, ఘనగాని మల్లేశం చేన్న రాజేష్, కాసుల నరేష్, వడ్డేమాన్ విప్లవ్, మాదాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.



28న మహాధర్నాను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

జిల్లావ్యాప్తంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న పోరుబాట కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని, పోచంపల్లి మండలం లోని వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారం ఈనెల 28న తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ మండల కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం పత్తి భిక్షపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా ఏర్పడి ఎనిమిదేండ్లవుతున్నా నేటికీ అన్ని రంగాలలో జిల్లా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నదన్నారు. జిల్లాలో కీలకమైన బస్వాపూర్ రిజర్వాయర్, గంధమల్ల రిజర్వాయర్, కాలువల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా ఉన్నదన్నారు.బస్వాపురం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి అవుతుందో ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన లేకపోవడం దారుణమన్నారు. జిల్లాలో 9 మండలాలకు పైగా మూసీ జల కాలుష్యంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మూసీ ప్రక్షాళన, జల కాలుష్య నివారణ కేంద్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా కేటాయించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మూసీ ప్రక్షాళనకు, జలాల శుద్ధికరణకు ఎస్టీపీ పాంట్లు ఎక్కడ ఏర్పాటు చేస్తారో కూడా గుర్తించ లేదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు వ్యక్తిగత సమస్యలైన రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. మండలంలో ఆయా గ్రామాల్లో లింకు రోడ్లు, కాలువలపై బ్రిడ్జిల నిర్మాణం, ఇండ్ల స్థలాలు, గ్రామాలకు బస్సు, మురికికాల్వల నిర్మాణం ఇలాంటి సమస్యలతో సతమతమవుతున్నారని విమర్శించారు.ఈ సమస్యలపై 28న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాలమధు, ప్రసాదంవిష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందల జ్యోతి మండల కమిటీ సభ్యులు నెల్లిగంటి జంగయ్య, నోముల కృష్ణారెడ్డి,

పిలాయిపల్లి కాల్వ ద్వారా చెరువులు నింపాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

పిలాయిపల్లి పిల్ల కాలవ ద్వారా జైకేసారం గ్రామంలో మర్రిచెరువును నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జైకేసారం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో మర్రిచెరువును శుక్రవారం పరిశీలించి మాట్లాడారు.స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పిల్లాయిపల్లి కాలువ నుండి పిల్లకాలువ ద్వారా మర్రిచెరువు నింపుతానని హామీ ఇచ్చారని, నేటికీ నెరవేర్చకపోవడం శోచనీయమని తెలిపారు.వేసవికాలం ప్రారంభం కావడంతో సాగునీరు ఎద్దడితో పంటపొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు.తక్షణమే హామీ ఇచ్చిన ప్రకారం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట నిలబెట్టుకోవాలని తెలిపారు.మర్రి చెరువు నింపితే గ్రామంలో మూడు కుంటలు నిండుతాయన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, పార్టీ గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, నాయకులు బోదాసు వెంకటేశం,మాదగోనిమారయ్య, పొట్టసాంబశివులు,బోదాసు నరేష్,దొడ్డి లింగస్వామి,పల్లె శివకుమార్,వనం విజయ్‌కుమార్,రాగిరుయాదయ్య,బొడిగె సైదులు, పల్లె అనిల్‌కుమార్,రుద్రగోని మధు, శివరాత్రి నర్సింహ, రైతులు పాల్గొన్నారు.

కాళేశ్వరం నీరందించడంలో కాంగ్రెస్ విఫలం

మళ్లీ సీఎంగా కేసీఆర్ రావాలి

డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



కోతకు వచ్చిన పంటలు నీరు అందక,లో వోల్టేజ్‌తో మోటార్లు సరిగా నడవక పంటలన్ని ఎండి పోతున్నాయని, మళ్లీ సీఎంగా కేసీఆర్ రావాలని రైతాంగం కోరుకుంటున్నారని డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మాసాపేట గ్రామం చెందిన యువరైతు ఎమ్మ శ్రీకాంత్ పంటలను పరిశీలించారు. సందర్భంగా రైతును పరామర్శించారు. పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత పెట్టుబడి పెట్టావని రైతును అడిగి తెలుసుకున్నారు.అధైర్య పడద్దని రాబోయేది కేసీఆర్ పాలనేనని మీకు అండగా నిలుస్తామని రైతుకు భరోసా ఇచ్చారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయం ఒక స్వర్ణ యుగంగా మారిందని రైతులే మాట్లాడడం గమనార్హమన్నారు.స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నీళ్లు తీసుకొచ్చామని నా పేరు నీళ్ల ఐలయ్య అని ప్రగల్బాలు పలుకుతున్నాడని మండిపడ్డారు. నీళ్ల ఐలయ్య కాదని కరువు తెచ్చిన ఐలయ్య అని అన్నారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే గ్రామాలలో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం ఇవ్వాలన్నారు. త్వరలో ఎండిపోయిన పంటలపై రైతులకు బాసటగా నిలిచేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడ్డమీద రవీంద్రగౌడ్, నాయకులు, ఒంటేరు సురేష్‌రెడ్డి, బుడిగె నర్సింగ్‌రావు, వాకిటి కిష్టయ్య, గుణగంటిబాబు, బండ బాలసిద్ధులు గుణగంటి సైదులు, బండి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమక్షంలో జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో హుజూర్‌నగర్ మాజీ మున్సిపాలిటీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యం కుమార్ రెడ్డి దొంతగాని శ్రీనివాస్‌కు కేకు స్వయంగా తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి ఈడుపు గంటి సుబ్బారావు, సులువ చంద్రశేఖర్ పలువురు నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా నరసింహుని ఎదుర్కోలు మహోత్సవం

అశ్వవాహనంపై ఊరేగిన స్వామివారు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముఖ్య ఘట్టాలైన స్వామివారి ఎదుర్కోలు మహోత్సవాన్ని శుక్రవారం రాత్రి అర్చకులు, వైభవంగా నిర్వహించారు. అశ్వ వాహనంపై లక్ష్మీనరసింహుడు మండపానికి వేంచేయగా అమ్మవారి వైపు స్వామివారి వైపు ఆచార్య పురుషులు నిత్యులు ముక్తులు స్వామి అమ్మ వాళ్లకు కళ్యాణగుణగణాలు వివరిస్తూ కళ్యాణాన్ని నిశ్చయం చేశారు.నిత్య మపాయనిగా భగవత్ అనుగ్రహాన్ని ఆయాఅవతారాల్లో భక్తులకు అందించిన తీరు అపూర్వమని స్వామి వారి కర్ణ సముద్రమును తయారు హృదయమును భక్త వాత్సల్యాన్ని పేర్కొంటూ ఎదురుకోలు వేడుకను చేపట్టారు.

జగన్మోహిని అలంకారంలో నరసింహుడు:ఉత్సవాల్లో భాగంగా ఉదయం జగన్మోహిని అలంకారంలో లక్ష్మీనరసింహున్ని తిరువీధుల్లో ఊరేగించారు.ఉత్సవ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు అను వంశిక ధర్మకర్త నరసింహా మూర్తి ,ఈవో ఏ భాస్కరరావు అధికారులు సిబ్బంది అర్చక బృందం పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధార్మిక సభలు: ఉత్సవాలలో భాగంగా ధార్మిక సాహిత్య సాంఘిత మహాసభలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఉదయం భజన మంగళవాద్యం,వైదిక ప్రార్థన ,అనంతరం హైదరాబాద్ చెందిన కులశేఖరాచారితో ఉపన్యాసం,మొగిలిచర్ల నాగమణితో హరికథ,రమేష్ రాజుతో డ్యాన్స్ అకాడమీతో కూచిపూడి నృత్యం చేపట్టారు.సాయంత్రం కృష్ణ డాన్స్ అకాడమీ ది టెంపుల్ డాన్స్ అకాడమీ ల ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం జరిగింది.పద్మశ్రీ డాక్టర్ శోభరాజ్ తో భక్తి సంగీత విభావరి భక్తులను అలరించింది

నేడు లక్ష్మీనరసింహుని కల్యాణం:ఉత్సవాల్లో ముఖ్య ఘట్టాలైన లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణవేడుకను శనివారం రాత్రి నిర్వహించనున్నారు కల్యాణ వేడుకకు రాష్ట్ర మంత్రులతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హాజరుకానున్నారు.

చూపెట్టిన స్థలంలోనే ఇల్లు నిర్మించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో నిర్మించే ఇండ్లకు తొలిసారి జియో ఫెన్సింగ్ చేయనున్నారు. దీనికోసం కృత్రిమ మేధా సహాయంతో ప్రత్యేక యాప్ అభివృద్ధి చేశారు దీంతో చూపించిన స్థలంలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాల్సి వస్తుంది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణములో దీన్ని అమలులోకి తేనున్నారు. 2013వ సంవత్సరంలో రాష్ట్రంలో జియో టాకింగ్ విధానాన్ని అమలు చేయడానికి అప్పటి ప్రభుత్వం ప్రతిపాదించిన ఆచరణలో మాత్రం అమలు కాలేదు. ఈసారి ఇందిరమ్మ నిర్మాణాలలో అక్రమాలు జరిగినట్లు తేలితే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధులు ఇవ్వబోమని కేంద్రం తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో అక్రమాలకు అవకాశాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం జియో ఫెన్సింగ్ విధానం కచ్చితంగా అమలు చేయాలని చూస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు 42 వేల ఇండ్లు మంజూరు కానున్నాయి. ఒక్కో నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇండ్ల చొప్పున ప్రభుత్వం మంజూరు చేయనుంది. ఉమ్మడి జిల్లాలో 12 నియోజకవర్గాల పరిధిలో 42,000 ఇండ్లు మంజూరు కానున్నాయి. ఎమ్మెల్సీ కోడ్ జిల్లాలో అమలులో ఉన్నందున జిల్లా నిర్మాణాలు మొదలు పెట్టేందుకు కొంత సమయం పట్టింది. కోడ్ అయిపోతున్నందున తదుపరి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఇక ఎల్ వన్ జాబితా ఇన్చార్జ్ మంత్రి అనుమతితో ఆమోదించటంతో స్థానిక ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించనున్నారు. మొదటి విడతలో సొంతంగా ఇంటి జాగా ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇటీవల సర్వే చేసిన అధికారులు సొంత జాగా ఉన్న నిరుపేదలతో కూడిన ఎల్ వన్ జాబితాను సిద్ధం చేశారు. ఇల్లు కట్టే స్థలాన్ని సర్వే సమయంలో చూపారు ఇప్పుడు ఆ స్థలంలో జియో ఫెన్సింగ్ చేయనున్నారు ఆ స్థలంలోనే ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయాల్సి ఉంటుంది ముగ్గు పోసే రోజు గ్రామ కార్యదర్శికి వార్డు అధికారికి సమాచారం ఇవ్వాలి. సర్వేలో చూపిన స్థలం ఇదేనా కాదా అనేవారు ధృవీకరించాలి తర్వాతే ప్రత్యేక యాప్‌లో స్థలం వివరాలు అక్షాంశ, రేఖాంశాల వివరాలతో జియో ఫెన్సింగ్ చేస్తారు తర్వాత తనిఖీకి వచ్చినప్పుడు ఆ స్థలం వద్ద నిలుచొని యాప్ ద్వారా పరిశీలిస్తారు. గతంలో ఇచ్చిన వివరాలు మ్యాచ్ అయితేనే ఫోటోల వివరాలు అప్లోడ్ అవుతాయి. ఏమాత్రం తప్పుడు సమాచారం ఉన్న ఈ యాప్ తిరస్కరిస్తుంది. గతంలో ఇందిరమ్మ ఇళ్లలో చాలా అక్రమాలు చోటు చేసుకున్నాయి ఒకసారి చూపించి మరో స్థలంలో ఇల్లు నిర్మించుకోవడం జరిగింది. పాత ఇండ్లకు కూడా రంగులు వేసి కొత్తగా చూపించి బిల్లులు తీసుకోవడం జరిగింది. ఇప్పుడు అటువంటి అవకాశం లేకుండా పోయింది. నిజమైన లబ్దిదారుడికి న్యాయం జరిగేలా ఈ యాప్ సమాచారం ఉపయోగపడుతుంది. ఇది ఎంతవరకు అమలవుతుందో వేచి చూడాల్సిందే.

నేడు లయోలా గోల్డెన్ జూబ్లీ వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

నేడు జిల్లా కేంద్రంలోని భాషా నాయక్ తండ సమీపంలో ఉన్న లయోలా పాఠశాలలో గోల్డెన్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలని పాఠశాల కరస్పాండెంట్ ఫాథర్ లూయి దాస్, ప్రిన్సిపల్ ఫాదర్ సునీల్ లు కోరారు. శుక్రవారం కమిటీ సభ్యులతో పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1975-2025 పాఠశాలలో విద్యను అభ్యసించిన దాదాపు 3 వేల మంది పూర్వ విద్యార్థులు ఈ వేడుకలకు హాజరుకానున్నట్లు చెప్పారు. సమావేశంలో కోర్ కమిటీ ప్రెసిడెంట్ ఆకారపు రమేష్, వైస్ ప్రెసిడెంట్ పుట్ట కిషోర్, అడ్వైజరి కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావు, గుర్రం సత్యనారాయణ రెడ్డి, దేవరశెట్టి జనార్దన్,రాచర్ల కమలాకర్, వజ్రయ్య, పూర్వ విద్యార్థులు సైదీ రెడ్డి, మద్ది శ్రీనివాస్ యాదవ్, బూర శేఖర్, శ్రీధర్, ఆనంద్, వెంకటరెడ్డి, సైదులు తదితరున్నారు.

క్షయ వ్యాధిని పూర్తిగా నివారించాలి

నవతెలంగాణ-పాలకీడు

సమాజంలో క్షయ వ్యాధిని పూర్తిగా నివారించాలని సూర్యాపేట జిల్లా వైద్యాధికారి కోటాచలం, మాజీ ఎంపీపీ గోపాల్ నాయకులు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీక్షయ సివిర్ 100 రోజుల కార్యక్రమాన్ని, మండలంలోని మీగడం పహాడ్ తండా గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల వద్దకు వైద్యులను పంపించి పరీక్షలు చేయిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలందరు వినియోగించుకోవాలని కోరారు. దగ్గు, కళ్లెలో రక్తం పడటం, రాత్రి పూట జ్వరంతో కూడిన చెమటలు పట్టడం,ఆయాసం,ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, నీరసం వంటి లక్షణాలున్న క్యాంప్ లో పరీక్షలు చేయించుకోవాలి అని తెలిపారు.తెమడ పరీక్షలు, చేస్ట్ ఎక్స్-రేలు, రక్తపోటు,మధుమేహం పరీక్షలు నిర్వహించారు. పైలక్షణాలతో వున్న వారికి స్పుటం పరీక్షలు, డిజిటల్ ఎక్స్-రేలు,మధుమేహం,రక్తపోటు తదితర పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నాగిని,క్లస్టర్ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్,హెల్త్ సూపర్ వైజర్ ఎల్పిహెచ్లు హెల్త్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఎంఈఓ

నవతెలంగాణ-తుంగతుర్తి

ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులకు అంకిత భావంతో బోధించి ప్రతి ఒక్కరు ఉత్తీర్ణులయ్యేలా చూడాలని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి పాఠశాలలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న పదో తరగతి విద్యార్థులకు ఓఎంఆర్ పత్రంలో వివరాలను నింపడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పందిరి మల్లయ్య డైరెక్టర్ వెంకట గోపాల్ సి ఆర్ పి మల్లయ్య ఉన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | మార్చి 08, 2025 | www.navatelangana.com

ఇన్‌స్పైరింగ్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు అందుకున్న జి.మాధవి



నవతెలంగాణ-చిట్యాల

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిష్టాత్మక 'ఉమెన్ ఇన్స్పైరింగ్ ఎక్సలెన్సీ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు "ను చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లోని బిఎమ్ బిర్లా సైన్స్ ప్లానిటోరియం లోని భాస్కరా ఆడిటోరియంలో పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న మహిళలు ఈ అవార్డులను అందుకున్నారు .ఈ అవార్డుల పురస్కారం అందజేత కార్యక్రమంలో భాగంగా విద్యా రంగంలో విశేష సేవలు అందించిన చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి కి ఎంపిక చేసి ప్రముఖ సినీ నటులు సుమన్ , దివ్యవాణి చేతుల మీదుగా అందజేశారు .ఈ సందర్భంగా గోగికార్ మాధవి మాట్లాడుతూ ... గత రెండు దశాబ్దాల కాలంగా పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి జీవితంలో అనేకమంది విద్యార్థినీ , విద్యార్థులను ఉత్తమ శ్రేణి విద్యార్థులుగా , ఉత్తమ బావి పౌరులుగా తీర్చిదిద్దేందుకు నా వంతుగా తీవ్రంగా కృషి చేశానని , అదేవిధంగా ఉపాధ్యాయ వృత్తిలో అనేకచోట్ల ఎదురైన ఎన్నో సవాళ్లను నిబద్ధతతో కూడిన నిజాయితీ తో ధైర్యంగా ఎదుర్కొని ఉపాధ్యాయ వృత్తి జీవితానికి గౌరవం తెచ్చేలా కృషి చేశానని అన్నారు. ఇటువంటి నా కృషిని గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేసిన పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఫౌండర్ డాక్టర్ అద్దంకి రాజా , మాజీ మంత్రి వేణుగోపాచారి, పుడమి సాహితీ వేదిక అధ్యక్షులు బాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

అన్నింటా... ఆమె





అవనీలో
సగం.. ఆకాశంలో సగం..
అన్నింటా సగం అయిన మహిళలకు ఎటువంటి హక్కులు ఉండేవికావు. కానీ పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప అనే పిలుపు మహిళల్లో చైతన్యస్ఫూర్తిని రగిలించింది. పురుషాధిక్యత నుంచి స్త్రీలకు స్వేచ్ఛ, ఆర్థిక, రాజకీయ సమానత్వానికి చట్టాలు తీసుకొచ్చినా ఇంకా పోరాటాలు చేయక తప్పడం లేదు . ఈనాటికి కూడా. ఎన్ని చట్టాలు వచ్చినా ఆడపిల్లలమీద అఘాయిత్యాలకు అడ్డుకట్ట పడటంలేదు. దుర్భర దుస్థితుల నుంచి పోరాటం స్ఫూర్తితో పుట్టింది అంతర్జాతీయ మహిళా దినోత్సవం. అమెరికాలోని ఇల్లినాయ్ రాష్ట్రంలోని చికాగో నగరంలో ప్రారంభమైన మహిళా దినోత్సవం ఇప్పుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. మహిళల పోరాటంలోంచి కార్మిక ఉద్యమం నుంచి పుట్టింది మహిళా దినోత్సవం..

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ -నల్లగొండ డెస్క్

మహిళలు తమ బాధలు, సమస్యలను చర్చించుకోవడానికి, నలుగురితో పంచుకోవడానికి ఒక రోజు ఉండాలని నిర్ణయించారు మహిళలు. ఆ రోజును మహిళా దినోత్సవంగా ప్రకటించారు. తొలిసారి అమెరికాలోని చికాగోలో మహిళా దినోత్సవానికి 1908లోనే బీజాలు పడ్డాయి. మహిళలకు పనిగంటలు, పనికి తగిన వేతనం, ఓటు వేసే హక్కు కోసం న్యూయార్క్ సిటీలో 15 వేల మంది మహిళలు ప్రదర్శన చేశారు. వారి డిమాండ్లతో అమెరికాలోని సోషలిస్టుపార్టీ 1909వ సంవత్సరంలో ఫిబ్రవరి 28న జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. జాతీయ మహిళా దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలని కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సదస్సులో క్లారా జెట్కిన్ ఈ ప్రతిపాదన చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు క్లారా జెట్కిన్ ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించారు. అలా మహిళలకు ఓటుహక్కు, సమానహక్కు సాధించడానికి ఇలాంటి సమావేశాలు నాందిపలికాయి.

1911 మార్చి 19న 10 లక్షల మందికి పైగా ఆస్ట్రియా, డెన్మార్క్, స్విట్జర్లాండ్ దేశ మహిళలు ఉత్సవాన్ని నిర్వహించారు. ఇందులో ఓటుహక్కు, ప్రభుత్వ పదవులు కావాలని డిమాండ్ చేశారు. ఉపాధిలో లింగ వివక్షను వ్యతిరేకించారు. అమెరికాలో మాత్రం ప్రతి ఫిబ్రవరి చివరి ఆదివారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. 1913లో తొలిసారిగా రష్యన్ మహిళలు ఫిబ్రవరి చివరి ఆదివారం మహిళా దినోత్సవాన్ని జరిపారు.మహిళలు తమ వ్యక్తిత్వాన్ని కాపాడుకోవడానికి, హక్కుల సాధనకు ఎన్నో పోరాటాలను ఒక్కో దేశంలో ఒక్కో పద్ధతిలో చేశారు. కానీ ఎవరు ఎటువంటి పద్ధతిలో పోరాటాలు చేసినా అవన్నీ మహిళల హక్కుల కోసమే జరిగాయి. 1914 నుంచి చాలా దేశాల్లో మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

మహిళల పోరాటాలతో సాధించిన విజయాలు...

1814లో జర్మనీలో మహిళా దినోత్సవం నిర్వహించి ఓటుహక్కు కావాలని తీర్మానం చేశారు. 1918 వరకు మహిళలకు అక్కడ ఓటుహక్కు లభించలేదు. 1917లో (గ్రెగేరియన్ క్యాలెండర్ ప్రకారం మార్చి8) సెయింట్ పీటర్‌బర్గ్ మహిళలు మొదటి ప్రపంచ యుద్ధం, రష్యాలో ఆహార కొరత నివారించాలని డిమాండ్ చేశారు. అదే రోజున వస్త్ర పరిశ్రమలోని మహిళా శ్రామికులు అధికారుల హెచ్చరికలను లెక్క చేయకుండా వీధుల్లోకి వచ్చి..హక్కుల కోసం నినాదాలు చేశారు.మార్చి 8న అధికారిక సెలవుగా ప్రకటించడానికి బోల్షెవిక్, అలెగ్జాండర్,కొలెవ్తైల్‌లు వ్లాదిమిర్ లెనిన్‌ను ఒప్పించారు. కానీ అది 1965 నాటి దాకా అమల్లోకి రాలేదు.

చైనాలో 1922 నుంచి మహిళా దినోత్సవాన్ని ప్రకటించినా సగం సెలవు రోజుగా పేర్కొన్నారు.1977 తర్వాత ప్రాచ్య దేశాల్లో మహిళా దినోత్సవానికి ప్రత్యేకత వచ్చింది. మహిళల హక్కులు, ప్రపంచ శాంతి దినంగా మార్చి 8ని ప్రకటించాలని పిలుపువచ్చింది.అమెరికా 1994లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం బిల్లును తయారు చేసింది. కాగా..ఇన్ని పోరాటాలు చేసినా..ఇన్ని త్యాగాలు చేసినా ఇంకా మహిళల సాధికారత ఇంకా ప్రశ్నార్థకంగానే ఉండటం దురదృష్టకరం. మహిళ కోసం వారి హక్కుల కోసం ఓ రోజును సాధించుకోవటానికి ఆనాటి మహిళా మణులు చేసిన పోరాటాలు ఎన్నో ఎన్నెన్నో..దిశను..నిర్దేశాన్ని వారే రచించుకున్నారు. మహిళా దినోత్సవాన్ని సాధించుకోవడానికి పలు దేశాల్లోని మహిళలు దశాబ్దాలుగా పోరాటాలు చేయాల్సి వచ్చింది. మహిళలు అంతరిక్షం నుంచి కుటుంబం దాకా సాధించిన ప్రగతి ఒక్క రోజులో సాధ్యం కాలేదు. ఎన్నో దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న విజయమిది. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత శిఖరాల్లో నిలిచిన మహిళకు ఇంకా లింగ వివక్ష, హింస, దురాగతాలు తప్పడం లేదు. మహిళా దినోత్సవం జరుపుకోవటం ప్రారంభమై 100ఏళ్లు దాటినా ఇంకా మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులు కూడా దక్కకపోవటం విచారకరమనే చెప్పాలి.

మహిళలకు గౌరవం దక్కడంలేదు

ఐద్వా నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు ప్రభావతి



క్లాక్‌టవర్ :సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు సాటి మనిషిగా గౌరవం దక్కటం లేదు. మహిళను మనిషిగా గుర్తించలేదు. వంటింటి కుందేలుగా మార్చాయి ద్వితీయశ్రేణి పౌరురాలుగా మార్చాయి. ".నస్త్రీ స్వాతంత్ర్య మనర్హతి" అని పేర్కొన్నాయి. ,మహిళను చదువుకు దూరం చేసింది సంపదలో అధికారం లేదు. కుటుంబ ఆస్తికి అనర్హురాలుగా ప్రకటించింది. పురుషుడితో సమానమైన వేతనం ఇవ్వకుండా ఆడదానివంటూ అరకూలిచ్చి అవమానించింది. పురుషుడి కామకాంక్ష తీర్చే యంత్రంగా మార్చింది.మాతృమూర్తి లేకుండా మానవ సమాజం లేదు సమాజ పునరుత్పత్తిలో ప్రముఖ పాత్ర పోశించింది మనుస్మృతి కాలమంతా మహిళను అన్ని రకాలుగా అణిచివేసింది. సంప్రదాయం పేరున మహిళా లను అణిచి వేసే ఈ స్థితిలో మహిళాలాంత ఐకమత్యం తో పోరాడాలని ఐద్వా పిలుపునిస్తుంది.

మహిళలు హక్కుల కోసం పోరాడాలి

పోలె బోయిన వరలక్ష్మి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నల్గొండ



మిర్యాలగూడ :మహిళలు హక్కుల కోసం పోరాడాలి. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా సమాజంలో గుర్తింపు పొందే విధంగా హక్కుల సాధించుకొని గౌరవంగా నిలబడాలి. శాస్త్ర సాంకేతిక రంగంలో ఎంతో అభివృద్ధి చెందుతున్న మహిళల పట్ల నేటికీ వివక్ష కొనసాగుతూనే ఉంది. తొలుత మహిళల పై వివక్ష రూపుమాపాలి. మహిళల పట్ల చిన్నచూపు చూడకూడదు. ముఖ్యంగా మహిళలు అన్ని రంగాలలో రాణించి సత్తా చాటాలి అప్పుడే మహిళలకు సమాజంలో గుర్తింపు వస్తుంది. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి కఠినంగా అమలు చేయాలి. అది సాధ్యం కావాలంటే మహిళలకు 50శాతం రిజర్వేషన్ చట్టసభల్లో అమలు చేయాలి. దానికోసం మహిళలు ఐక్యంగా ఉండి ఉద్యమించాలి.

మహిళలు మానసికంగా అధిగమించాలి నల్లగొండ ప్రభుత్వ వైద్య విద్య కళాశాల ప్రిన్సిపాల్ నరాల శ్రీవాణి



నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి : పురుషుల కంటే శారీరకంగా బలహీనమనే భావనను మానసికంగా మహిళలు అధిగమించాలని నల్లగొండ ప్రభుత్వ వైద్య విద్య కళాశాల ప్రిన్సిపాల్ నరాల శ్రీవాణి. పేర్కొన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఆమె నవ తెలంగాణతో మాట్లాడుతూ పురుషుల కంటే మహిళలకి అధిక శక్తి సామర్థ్యాలు ఉంటాయని పేర్కొన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. మహిళలు ఇంటికి పరిమితం కాలేదు. మెడికల్ విభాగంలో పరిశీలిస్తే పురుషుల కంటే ఎక్కువ స్త్రీలు ఉన్నారు. మెడికల్ కాలేజీలో 75శాతం అమ్మాయిలు ఉంటే 25శాతం అబ్బాయిలు ఉన్నారు. ఇంట్లో బాధ్యతలు నిర్వర్తిస్తూనే తమ విధుల్ని సంపూర్ణంగా విజయవంతంగా చేస్తున్నారు. మహిళలకు మాతృత్వ లక్షణాలు ఉంటాయి కాబట్టి ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా మహిళలకు శక్తి అధికంగా ఉంటుందని మేము నమ్ముతాం.

మహిళలపై వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నాయి

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి



సూర్యాపేట : దేశవ్యాప్తంగా రోజురోజుకు మహిళలపై హత్యలు, వేధింపులు పెరిగిపోతున్నాయి. వాటిని నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందుతున్నాయి. ప్రభుత్వాలు ఘటనలు జరిగినప్పుడు మాత్రం హడావుడి చేస్తున్నారు తప్ప మిగతా రోజుల్లో మహిళలకు రక్షణ గాలికి వదిలేస్తున్నారు. దీని మూలంగా పసిపిల్లల నుండి పండు ముసలి వారిని కూడా వదలకుండా అత్యాచారాలకు పాల్పడుతున్నారు. మహిళలు ధరించే దుస్తుల పట్ల, మహిళల పట్ల సాక్షాత్తు కేంద్ర మంత్రి వర్గంలో ఉన్న కీలక నాయకులే మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడుతున్న ఘటనలు అనేకం చూసాము. మహిళల రక్షణకు కేవలం కాగితాల పైన జీవోలు మాత్రమే విడుదల అవుతున్నాయి తప్ప చట్టం మహిళలకు రక్షణ కల్పించడం లేదు. మహిళలపై అగత్యాలను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి కఠినంగా శిక్షించాలి

మహిళలు ఉన్నత శిఖరాలకు ఎదగాలి:

డాక్టర్ ఎస్.సమత (వైద్యనిపుణురాలు కోదాడ)



కోదాడ టౌన్ : మహిళలు సమాజంలో పురుషులతోపాటు ఉన్నతమైన రంగాలలో రాణించినప్పుడే మహిళలకు నిజమైన గౌరవం ఉంటుంది. మహిళలు ఏ రంగంలో రాణించాలన్నా.. ధైర్యసహసాలతో ముందుకు సాగాలి. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తేవాలి. చిన్ననాటి నుండే విద్యార్థులకు కరాటే టైక్వాండో లాంటి శిక్షణలు ఇప్పించాలి.

గౌరవప్రదంగా బతకాలి : బట్టుపల్లి అనురాధ ఐద్వా జిల్లా కార్యదర్శి



భువనగిరి : మహిళలు సమాజంలో గౌరవప్రదంగా బతకాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ కోరారు. మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక, ఉద్యోగ, ఉపాధిరంగాల్లో రాణించడానికి విద్యలో రాణించాలన్నారు అందుకోసం పట్టుదలతో నిరంతరం కృషి చేయాలన్నారు.దేశంలో మత విశ్వాసాల పేరా మూఢ నమ్మకాలను, అభద్రతాభావాలను పెంచడానికి ఒకవైపు మనువాదులు మరోవైపు ఇతర వర్గాల ప్రయత్నిస్తున్నాయని ఆ రెండింటిని మహిళలు చైతన్యంతో ఎండగట్టాలన్నారు. సమాజంలో మహిళల పట్ల గౌరవం పెరిగే విధంగా పాలకులతో పాటు కుటుంబంలోని పెద్దలు మానవీయ విలువలు పెంచాలి.

అవకాశాలు అందిపుచ్చుకొని మహిళలు మరింత ముందుకు రావాలి

మామిడి ప్రమీల ,న్యాయవాది, క్లాక్‌టవర్



ఎడ్యుకేషన్ పరంగా ఆడపిల్లలకి అన్ని రకాల రిజర్వేషన్లు కల్పించడం ద్వారా అత్యున్నతమైన స్థానాల్లో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుత కాలంలో ఆడపిల్ల పుడితే కుటుంబమంతా పండగ చేసుకునే రోజుల్లో మనం ఉన్నప్పటికీ మహిళలపై అరాచకాలు, దాడులు, దౌర్జన్యాలు మాత్రం నానాటికీ పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు మహిళా చట్టాలను కఠినతరం చేసి మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉంది. ప్రతి విషయంలో కూడా స్త్రీ, పురుషులిద్దరూ సమానమైన ప్రాధాన్యత ఉన్నప్పటికీ మహిళలు మరింత ముందుకు వచ్చి అన్ని రంగాల్లో అభివద్ధి చెందాలి.

నేటికీ మహిళల పట్ల చిన్నచూపే

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర



సూర్యాపేట : స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు అవుతున్నా నేటికీ సమాజంలో మహిళల పట్ల చిన్నచూపు కొనసాగుతున్నది. కూలి ఇచ్చే దగ్గర మగ,ఆడ అనే తేడా చూస్తున్నారు. పని ప్రదేశంలో మహిళలకు సౌకర్యాలు కల్పించడం లేదు. నేటికీ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతున్న మహిళల పట్ల మాత్రం చిన్న చూపు సమాజం చూస్తుంది. నేటికీ మహిళలకు చిన్న వయసులోనే పెళ్లిళు చేయడం మూలంగా వారు గర్భకోశ వ్యాధులకు గురై చిన్న వయసులోనే గర్భాన్ని కోల్పోతున్నారు. ఆడపిల్ల పుట్టింది అంటే ఈసడించుకునే పరిస్థితి నేటికి కూడా కొనసాగుతుంది. నేడు మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతున్న మహిళలు నేటికీ వివక్షతకు గురవుతున్నారు.

మహిళలు ధైర్యంగా ముందుకు పోవాలి

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి



నవతెలంగాణ-చౌటుప్పల్

మహిళలు పురుషుల కంటే ఎక్కడా తక్కువ కాదన్న మనోధైర్యంతో ముందుకు పోవాలి. ప్రస్తుతం అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారు. అమ్మాయి చదువుల విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయొద్దు. అబ్బాయిలతో సమానంగా వారికి అవకాశాలు కల్పించాలి. అమ్మాయి విద్యావంతురాలైతే భవిష్యత్తు తరాలకు భవితనిస్తుంది.ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలు వినియోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికి ప్రత్యేక శుభాకాంక్షలు.

స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్ సాధనకు దశల వారీగా ఉద్యమం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్,జిల్లా పరిషత్లలో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు.శుక్రవారం చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం కుంట్లగూడెం, నేలపట్ల, జై కేసారం గ్రామాలలో స్థానికసంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేకచట్టం చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 1నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న లక్ష సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా చౌటుప్పల్ మండలం ఎస్. లింగోటం, కుంట్లగూడెం, నేలపట్ల, జె,కేసారం గ్రామాలలో సంతకాల సేకరణ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నేషనల్ డిసెబుల్డ్ స్టడీస్ రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది (రాష్ట్ర జనాభాలో 12.02 శాతం) వికలాంగులున్నారన్నారు. రాష్ట్రంలో 2024 డిసెంబర్ నాటికి 12,769 గ్రామ పంచాయతీలు 130 మున్సిపాలిటీలు13 మున్సిపల్ కార్పొరేషన్స్ 540 మండల పరిషత్తులు, 32 జిల్లా పరిషత్తులు ఉన్నాయన్నారు. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నారని తెలిఅపరు..అఖిల భారత కాంగ్రెస్ కమిటీ హామీ ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున పంచాయతీ రాజ్,మున్సిపల్ చట్టానికి సవరణలు చేసి,ఇద్దరు వికలాంగులను నామినేట్ చేసేందుకు వీలుగా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018,తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019లలో సవరణలు చేసి,ప్రత్యేక చట్టం చేసి వికలాంగులకు అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేస్తే గ్రామ పంచాయతీలలో 25,538 మందికి, మున్సిపాలిటీలలో 260 మందికి, మున్సిపల్ కార్పొరేషన్లలో 26 మందికి, మండల ప్రజా పరిషత్‌లలో 1080 మందికి జిల్లా పరిషత్లలో 64 మందికి రాజకీయ అవకాశాలు వస్తాయని తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 26,968 మందిని నామినేటెడ్ చేయడానికి అవకాశం ఉందన్నారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో వికలాంగులకు(నామినేట్) ప్రతినిత్యం కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేసి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి రాయగిరి యాదగిరి, జైకేసారం గ్రామ అధ్యక్షురాలు శంకరమ్మ, పోలోజు భిక్షమాచారి, చంద్రమ్మ, కుంట్లగూడెం అధ్యక్షురాలు గువ్వల చంద్రకళ,గువ్వలజ్యోతి, లింగోటం గ్రామ నాయకులు వనం శ్రీనివాస్, నేలపట్ల గ్రామ నాయకులు కడారి భిక్షపతి,అశోక్, గణేశాచారి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డులో ఇటీవల వేముల యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం కొండ నాగయ్య గౌడ్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు చైర్మన్ కొండ శ్రీను మృతుని కుటుంబానికి రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్, భూపతి వెంకట్ నారాయణ గౌడ్, సలోజు శ్రీనివాస్, భూపతి శ్రీనివాస్ గౌడ్, నర్సింహ,. భూపతి వీరయ్య గౌడ్, సైదులు, ముత్తయ్య పాల్గొన్నారు.

గుజ్జ గ్రామానికి ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలని వినతి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని గుజ్జ గ్రామానికి నార్కట్ పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును పునరుద్ధరించడంతో పాటు ప్రస్తుతం నడుస్తున్న నల్లగొండ డిపోకు చెందిన బస్సును గ్రామం లోపలికి వెళ్లి తిరిగి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం సీపీఐ(ఎం)నాయకులు నల్లగొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం మాట్లాడారు.కరోనాకు ముందు నార్కట్‌పల్లిడిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉదయం 6.30 గంటలకు నార్కట్పల్లి నుంచి బయల్దేరి బ్రాహ్మణ వెల్లెంల, పలివెల,గుజ్జ, సర్వేల్ గ్రామాల మీదగా చౌటుప్పల్‌కు వెళ్లి తిరిగి అదే గ్రామాల మీదగా నార్కట్‌పల్లికి చేరుకునేదన్నారు.ఉదయం సాయంత్రం ఇలా రోజుకు రెండు పర్యాయాలు తిరిగేదన్నారు.ప్రస్తుతం నడుస్తున్న నల్లగొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గ్రామం లోపలికి వెళ్లి హైదరాబాదులోని దిల్‌షుఖ్‌నగర్ వరకు వెళ్లి తిరిగి వచ్చేదన్నారు.కరోనా సమయంలో బంధయిన ఈ బస్సులు తిరిగి నల్లగొండ డిపోకు చెందిన బస్సు ప్రారంభమైనప్పటికీ నార్కట్‌పల్లి డిపోకు చెందిన బస్సు ప్రారంభం కాలేదన్నారు.వాణిజ్య పంటలకు కేంద్రమైన గుజ్జ గ్రామానికి బస్సు సౌకర్యాలు లేకపోవడం వల్ల పండించిన పంటలను అమ్ముకునేందుకు రైతులు, విద్యాబుద్ధులు నేర్చుకునేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు,వివిధ అవసరాల కోసం వెళ్లే ప్రజలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్సులను తిరిగి పునరుద్ధరించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో నారాయణపురం మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, గుజ్జ మాజీ సర్పంచ్ చాడ నరసింహ,ఉపసర్పంచ్ వెలిజాల గోపిక,రైతు సంఘం నాయకులు బొమ్మగాని శంకరయ్య, మహిళా సంఘం నాయకురాలు కుకుడాల మంగమ్మ తదితరులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి : డాక్టర్ జీవనజ్యోతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని డాక్టర్ జీవనజ్యోతి కోరారు మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమెతో పాటు డాక్టర్ మువ్వ రామారావు పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక రాజకీయ విద్యా వైద్య రంగాలలో అభివృద్ధిని సాధించే విధంగా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగాలన్నారు .లింగ వివక్షత త్వరితగతిన, స్త్రీ, పురుష సమాభావన సాధించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎండి మహమ్మద్ అలీ , డైరెక్టర్ షహలా బూతులు గారు, ప్రిన్సిపల్ డాక్టర్ మురళి , వివిధ విభాగ అధిపతులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరంతో పేదలకు మేలు

ఎమ్మెల్సీ కోటిరెడ్డి



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ఉచిత వైద్య శిబిరంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం,తిరుమలగిరిసాగర్ మండలం బోయగూడెం గ్రామంలో మేము సైతం మీకోసం ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్ , ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో,మలక్ పేట యశోద హాస్పిటల్ శ్రీ లక్ష్మి డెంటల్ ,లయన్స్ ఐ హాస్పిటల్ల వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వహించాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తను జన్మించిన ఊరిలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన శివ కుమార్ యాదవ్ ను ఆయన అభినందించారు. ఈ శిబిరంలో 200 మంది రోగులకు ఫ్రీ టెస్టులు, ఉచిత మందులు పంపిణీ చేశారు. తదుపరి ఎమ్మెల్సీ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అంగన్వాడి టీచర్లకు,ఆశ వర్కర్లకు శాలువాలతో ఘనంగా సత్కరించి మేమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలోఅల్లి పెద్ది రాజు యాదవ్,ఫౌండేషన్ ఆర్గనైజర్ ధన లక్ష్మి,మాజీ సర్పంచ్ కృష్ణ ప్రసాద్,గ్రామస్తులు కూన్ రెడ్డి లింగారెడ్డి,తెనాలి సాయిరాం రెడ్డి,మాలె సత్యం రెడ్డి,చల్లా కొటేష్ యాదవ్, బంగారి యాదవ్,వంగూరి శ్రీనివాస్,జలంధర్ రెడ్డి,యం.సి.కె.ఆర్ యువసేన నాయకులు రవీంద్ర చారి, గడ్డమీదీ నాగార్జున,శ్రావణ్,గ్రామస్తులు, పాల్గొన్నారు.

మహిళలలు లేనిదే సృష్టి లేదు

నవతెలంగాణ-భువనగిరి

మహిళలలు లేనిదే సృష్టి లేదని డాక్టర్ సురేష్ కుమార్ మహిళా శక్తిని కొనియాడారు.శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఐఈయూ జిల్లా కార్యాలయంలో శ్రామిక మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ప్రముఖ చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సమాజ మనుగడలో స్త్రీ పాత్ర చాలా గొప్పదని తల్లిగా, చెల్లిగా , ఇల్లాలుగా ఇలా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ ఓర్పు సహనంతో కుటుంబాన్ని ముందుకు నడిపించడంలో అమ్మ పాత్ర మరవలేనిది కొనియాడారు.సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలు తమ హక్కుల కోసం పోరాడిన రోజు మహిళా దినోత్సవం అని మహిళలపై పనిభారం తగ్గించుకోవాలన్నారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని మహిళా హక్కులకోసం పోరాటాలు నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.సీఐటీయూ జిల్లా కార్యాలయం నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు మహిళలలకు పనిభారం తగ్గించాలని, కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య , మాయకృష్ణ, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న, సిలివేరు రామకుమారి,గ్రామపంచాయితీ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ,ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు రంగసంతోష, కోశాధికారి పుష్ప,నాయకులు జ్యోతి, సైదమ్మ మంగమ్మ, నాగమణి అంగన్వాడీ ఉద్యోగులు, ఆశాలు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

పాడి రైతుల ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వడపర్తి, బీఎన్ తిమ్మాపురం , చందుపట్ల, చీమల కొండూరు, వీరవల్లి, ముస్తాల పెల్లి గ్రామాలలో పాడి రైతుల ధర్నా సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం స్థానిక రైతులతో కలిసి తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్‌డెయిరీ ఆస్తులనుఅమ్మొద్దన్నారు.పాల రైతులను ప్రభుత్వం గ్రాంట్స్ ఇచ్చి ఆదుకోవాలని,యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మదర్ డైరీకి చెందిన పాలరైతులకు 6 పాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, విజయడెయిరీకి చెందిన పాల రైతులకు అక్టోబర్,నవంబర్, ఫిబ్రవరికి సంబంధించిన 2 బిల్లులు మొత్తం 4 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే పెండింగ్ పాల బిల్లులని చెల్లించాలని డిమాండ్ చేశారు.విజయడెయిరీ, మదర్‌డెయిరీ సంస్థల నుండి రూ.85 కోట్ల పెండింగ్ పాలబిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈనెల 11న భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే పాల రైతులధర్నాలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చీమలకొండూరు మాజీ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, వడపర్తి మాజీ ఉపసర్పంచ్ పాండాల మైసయ్య పాలసంఘం అధ్యక్షులు, ఉడుత జంగయ్య, ఎలిమినేటి రామకృష్ణారెడ్డి, బొబ్బిలి బాలనరసింహ,ఉడుత నవీన్,మేడబోయిన ఆంజనేయులు , బుచ్చాల వెంకటేష్, తుమ్మల రవి, ఆకుల భద్రయ్య, మదర్‌డెయిరీ చైర్మెన్ జిలుగు రాజేశ్వరి, లగ్గాల మహేష్, రాయిగిరి వెంకన్న, చైర్మెన్ సుబ్బు మల్లేష్, చింతలపాండు, వీరవెల్లి చైర్మెన్ ఎలకరాజు కృష్ణ, కంచి ఎల్లేశ్వర్,వడ్డే సాయిబాబు, మంగ సురేష్, తిమ్మాపూర్ పాలచైర్మెన్ పిన్నెం నర్సింహ, తోటకూరి వీరస్వామి,పిన్నెం కనకరాజు, జిన్నా కరుణాకర్, పాలరైతులు పాల్గొన్నారు.



పల్లివాడ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని పల్లివాడ గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్ గా అక్షిత, ఎమ్మెల్యే గా చరణ్, ప్రధానోపాధ్యాయులుగా సీతు, డీఈవో గా శివమణి వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు స్థానిక ఎంపీడీవో భూక్యా యాకూబ్‌నాయక్ బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో, ఎంపీఓ రాహుఫ్ అలీ, ఏపీవో ఎంకన్న, పంచాయతి కార్యదర్శి శిరీష లతో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాలహెచ్ఎం సుధారాణి, ఉపాధ్యాయులు ఘనీరాం, రఘురాంరెడ్డి, పాల్వంచ హరికిషన్, జయశ్రీ, నిర్మలదేవి, కృష్ణయ్య, భూపాల్, లలిత, మధుబాబు, విద్యా వాలంటీర్లు, పాఠశాల సిబ్బంది, విద్యారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ స్వతహాగా రాణించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మహిళలు అన్ని రంగాలలో స్వతగా ముందడుగు వేయాలని కొయ్యలగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడి యాదగిరి అన్నారు.శుక్రవారం చౌటుప్పల్ మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో కృషి చేస్తున్న మహిళామణులకు ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడి యాదగిరి, కంటూ నాగేష్ సమక్షంలో వివిధ రంగాలలో కృషి చేసిన మహిళా మణులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ పొట్టబత్తిని మాలతి డాక్టర్ వర్కాల ఉమామహేశ్వరి చేనేత రంగ డిజైనర్ వర్కాల విజయలక్ష్మి మాజీ ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ ఆశా వర్కర్ కోడెం స్వరూపారాణి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పోరెడ్డి సుజాత విద్యా వాలంటీర్లు ఉదర నిర్మల రేణుగంటి రజిని గంజి వనిత,మణెమ్మలకు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసీ కమిటీ చైర్మెన్ వర్కాల రఘురాం ,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. (వీరలకు బహుకరించి ఘనంగా)

కిరాణా షాప్‌లో చోరీ



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారిని అనుకొని సర్వీస్ రోడ్డులో ఉన్న బాలాజీ కిరణ షాప్‌లో గుర్తుతెలియని దుండగులు దొంగలు పడ్డారని షాప్ యజమాని ఊర కృష్ణమూర్తి శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. షాప్ యజమాని ఊర కృష్ణమూర్తి గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో షాప్‌కు సెటర్‌కు తాళం వేసి వెళ్లిపోయారు.శుక్రవారం ఉదయం 7:30 ప్రాంతంలో షట్టర్ కు అడ్డంగా తాడిపత్రితో మూసివేసి ఉంది.తాడిపత్రి తీసి చూస్తే షట్టర్‌ను పగలగొట్టి షాప్‌లో ఉన్న 8 కాటన్ల సిగరెట్లను దొంగలించారని ఊరకృష్ణమూర్తి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.క్రైం ఇన్‌స్పెక్టర్ యాదగిరి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాని విమెన్ ఎంపవర్మెంట్ సెల్, జాతీయ సేవా పథకం, స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళ అధ్యాపకులను, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. అనంతరం కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు.డాక్టర్ జహీదాబేగం మాట్లాడుతూ తన జీవితంలో అనేక కష్టనష్టాలు ఎదురైనా ఈ స్థాయికి చేరుకోవడానికి తన తండ్రి ప్రోత్సాహం ఎంతో ఉందని తెలిపారు. తన తండ్రి కోరిక మేరకు గిన్నిస్ బుక్ రికార్డులో స్థానం సంపాదించానని తెలిపారు ఇదే స్ఫూర్తిని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆమెన్ ఆకాంక్షించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సునీత మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, తమకు చేయూతనిస్తే ఇంకా బాగా పనిచేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.కళాశాల ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ జే. చిన్నబాబు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ కిషన్, తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ కృష్ణ కౌండిన్య,అధ్యాపకులు డాక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం.రవీందర్‌రావు, డాక్టర్ లక్ష్మీ నీలిమ, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ రాచమల్లు శ్రీను, శ్రీనివాసులు, నరేష్, యాదగిరి, ఆంజనేయులు, అధ్యాపకేతర సిబ్బంది,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



రైతుల పక్షాన పోరాడుతున్న సంస్థ భారతీయ కిసాన్ సంఘ్

నవతెలంగాణ-బొమ్మలరామారం

రైతు సమస్యల పరిష్కారం కోసం రైతుల పక్షాన నిలబడి పోరాడుతున్న సంస్థ భారతీయ కిసాన్ సంఘ్ అని జిల్లా కార్యదర్శి కాటం అయిలేష్‌కుమార్ అన్నారు.బొమ్మలరామారం మండలకేంద్రంలో శుక్రవారం భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ వారోత్సవాలలో భాగంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు సమస్యల పరిష్కారం కోసం రైతుల పక్షాన నిలబడి పోరాడుతున్న సంస్థ భారతీయ కిసాన్ సంఘ్ అన్నారు.ప్రపంచంలోనే ఎక్కువ సభ్యత్వం కలిగిన సంస్థ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్రతి ఎకరాకు రూ.15 వేలివ్వాలని కోరారు..ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బెజ్జంకి పాపిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు తుమ్మల ఉపేందర్,తాజా మాజీ ఉపసర్పంచ్ జూపల్లి భరత్, నాగిరెడ్డి రఘుపతిరెడ్డి, చాగంటి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 8న నల్గొండ పట్టణ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు పట్టణంలోని రామగిరిలో గల వెంకటేశ్వర హోటల్ బ్యాంకెట్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులను, నూతనంగా ఎంపికైన మహిళా కాంగ్రెస్ సభ్యులను సన్మానించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని మహిళా కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ శ్రేణులంతా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

చెరువు కాలువను ఆక్రమించిన వారిపై చర్య సుకోవాలని వినతి

నవతెలంగాణ-కట్టంగూర్

మండలంలోని పామనగుండ్ల గ్రామ చెరువుకి ఏపీ లింగోటం చెరువు నుండి వచ్చే కాలువను ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలని శుక్రవారం డిప్యూటీ తహసిల్దార్ సుకన్యకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా మాజీ సర్పంచ్ కొరివి యాదగిరి మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 75, 76, 79, 80 లలో ఏపీ లింగోటం చెరువు నుండి గ్రామంలోని చెరువుకు కాలువ ఉన్నదని ఇట్టి కాలువను కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మించారని, అధికారులు సర్వే నిర్వహించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. వినతి పత్రం అందించిన వారిలో నాయకులు మండడి సత్తిరెడ్డి కనుకల ధర్మారెడ్డి తదితరులు ఉన్నారు.

మున్సిపాలిటీ ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించాలి

నవతెలంగాణ-చిట్యాల

మున్సిపాలిటీ ప్రజలకు ఉపాధిహామీ పనులు కల్పించాలని, ఎస్సీ, బీసీ కాలనీ ఇండ్లపై ఉన్నటువంటి 11కేవీ మెయిన్ లైన్ తొలగించాలని , మంచి మంచినీటి సౌకర్యార్థం ప్రత్యేక ట్రాన్స్ఫర్ మంజూరు చేయవలసిందిగా అదేవిధంగా ఆంజనేయ స్వామి వీధిలో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేని గూడెంలో సిపిఎం పార్టీ చేపట్టిన ప్రజా సమస్యలపై సర్వేలో భాగంగా ప్రజా సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్న సిపిఎం పార్టీ నాయకులు జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పట్టణ శాఖ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శాఖ కార్యదర్శి పాలమాకుల అర్జున్, ఐతరాజు యాదయ్య, వెంకన్న,చొప్పరి అంజయ్య రుద్రవరం మహేశ్వర్, చొప్పరి మల్లయ్య, నాగిళ్ల అరుణ, నాగిళ్ల మల్లమ్మ రుద్రవరం లక్ష్మమ్మ, నాగిళ్ల స్వామి, మైల బిక్షం, గ్రామ ప్రజలు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలపై హింసను వ్యతిరేకించండి

నవతెలంగాణ-నకిరేకల్

మహిళలపై జరుగుతున్న హింసను వ్యతిరేకించాలని పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ, హంస ఫౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మి, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బిజెపి పాలనలో పితృస్వామ్య పద్ధతుల వల్ల దళితులు, మైనార్టీ వర్గాల చెందిన మహిళలు దాడులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులాంతర మతాంతర వివాహాల జంటలపై హింసాత్మక దాడులు హత్యలు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పీ.ఓ.డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు అంబటి చిరంజీవి, పి.ఓ.డబ్ల్యూ జిల్లా నాయకులు సిలువేరు సునీత, కప్పుల ఉపేంద్ర, మామిడోజు నాగమణి, అంబటి సునీత,పుట్ట కళమ్మ, జయేదా, భద్రమ్మ చైతన్య, స్వరూప, రజిత, మరియమ్మ ,వెంకటమ్మ పాల్గొన్నారు.

మహిళలు రాణిస్తేనే సమాజ వికాసం

నవతెలంగాణ-నకిరేకల్

మహిళలు విద్యారంగంతో పాటు అన్ని రంగాలలో రాణించినప్పుడే సమాజానికి నిజమైన అభివృద్ధి వికాసం సిద్ధిస్తుందని నకిరేకల్ మున్సిపల్ చైర్పన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంయుక్తంగా అంతర్జాతీయ మహిళాదినోత్సవం నిర్వహించారు. మహిళలను ఒక వర్గంగా చూసినప్పుడు అగ్రవర్ణ ధనిక పట్టణ మహిళలకూ, అట్టడుగు గ్రామీణ నిరు పేద మహిళలకూ ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. ఈ అనంతరం స్ఫూర్తిదాయక మహిళల జీవన కథనాల ప్రదర్శనలో ప్రతిభను కనబరిచిన 11 మంది విద్యార్థులకు నగదు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లీ యాదయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ కే. హరిత, వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు పాల్గొన్నారు.

'గ్రీన్ గ్రోవ్'లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ లోనీ గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ముందస్తు మహిళా దినత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమంలో భాగంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మాతృ మూర్తులకు, మహిళా ఉపాధ్యాయులను, పాఠశాల పరిసర ప్రాంతాలలో కూడా పరిచేస్తున్న మహిళా పారిశుద్య కార్మికులను సన్మానించారు. విద్యార్థులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ విశిష్టతను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏవో పోల గోవర్ధన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-చందూరు

గట్టుప్పల మండలంలోని వెల్మకన్నె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రి, ఎంపీ,ఎంఎల్ఏ,వివిధ రకాల అధికారులుగా,ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. తదనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం మహేష్, ఉపాధ్యాయురాలు స్వప్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పారిజాత, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్:మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.కలెక్టర్‌గా పల్లవి,జాయింట్ కలెక్టర్‌గా దీక్షిత,ఎమ్మెల్యేగా మనోహర్,డీఈఓగా నిహారిక, ఎంఈఓ గాపావని,హెచ్ఎంగా జయశ్రీ ఉపాధ్యాయులుగా చక్కని ప్రతిభను కనబరిచారు.పిల్లలు చేసిన నృత్యాలు విశేషంగా ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో హెచ్ఎం బానోతు సక్రునాయక్, ఉపాధ్యాయులు తిరుమలరెడ్డి, జానీపాషా,రామాంజి రెడ్డి,అశోక్‌కుమార్, వీరయ్య,సైదిరెడ్డి,విజయలక్ష్మి భవాని లావణ్య పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-పెద్దవూర

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఆడెపు నాగార్జున మాతృమూర్తి ఆడెపు లక్ష్మమ్మ అనారోగ్య కారణాల వల్ల కొద్దీ రోజుల క్రితం మృతి చెందారు. శుక్రవారం వెలమ గూడెం లోని ఆడెపు నాగార్జున స్వగృహానికి వెళ్ళి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం ఎంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కామిరెడ్డి ఎల్లారెడ్డి,షేక్ ముస్తాఫ, గజ్జల నాగార్జున రెడ్డి,గజ్జల శివారెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి, నితిన్, తేరా అఖిల్ రెడ్డి,వైఎస్ఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్,పోలోజు రమేష్ చారి, మల్లికార్జున చారి మరియు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలో ... కుంభం కృష్ణారెడ్డి

నవ తెలంగాణ - నాంపల్లి



మండల కేంద్రానికి చెందిన ఎదుళ్ల వెంకటేశ్వర్లు - రేణుక ల రెండవ కుమారుని మొదటి జన్మదిన వేడుకలకు కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు రవి కుమార్, ప్రభుదాస్, ఎదుల్ల రాములు, హనుమంతు, వెంకటయ్య, రాజశేఖర్ రెడ్డి, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

సన్ రైస్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ - నాంపల్లి

మండల పరిధిలో పసునూరు గ్రామంలోని సన్ రైజ్ కాన్సెప్ట్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులచే స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా, రాజకీయ నాయకులుగా, అధికారులుగా పలు హోదాలలో అభినయించి పలువురి ప్రశంసలు పొందారు. ఎమ్మెల్యేగా మదన్, డీఈవోగా స్పందన, ఎంఈఓ గా అనూష, ఎమ్మార్వో గా తేజశ్రీ, ప్రిన్సిపల్ గా షాన్వి పాత్రలు పోషించారు. అనంతరం ముగింపు సమావేశంలో విద్యార్థిని విద్యార్థులతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలకృష్ణ, ప్రిన్సిపల్ యాదయ్య, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

డీజే సౌండ్ వినబడితే జైలుకే: ఎస్ఐ వీరశేఖర్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

వివాహ, ఇతర వేడుకలలో డీజే సౌండ్ పెట్టే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుని వారిని జైలుకు పంపిస్తామని ఎస్ఐ వీర శేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్, ఎస్ఎస్ సి , ఇతర పోటి పరీక్షలు ఉన్నందున వివాహ ఊరేగింపులలో , ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టి విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు , సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించే డీజే ఆపరేటర్లపై, డీజేల యజమానులపై , వేడుకల కోసం డీజేలని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి, డీజేలని సీజ్ చేసి, వారిని జైలు కి పంపడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. కావున డీజే సౌండ్స్ నిర్వాహకులు ,వేడుకలు జరుపుకునే వారు పై విషయమును దృష్టిలో పెట్టుకొని నిబంధనలు అతిక్రమించొద్దన్నారు.ఎవరైన నిబంధనలు అతిక్రమిస్తే జైలుకు వెళ్ళక తప్పదన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-చిలుకూరు

విద్యార్థులే ఉపాధ్యాయులుగా వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నారని కొండాపురం హెచ్ఎం సురగాని లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపురం గ్రామంలో పీఎస్ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠాలు బోధిస్తున్న తీరు పలువురిని ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నూతనకల్: మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలతో పాటు మండల పరిధిలోని ఎడవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం శపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ అధికారులు, ప్రజాప్రతినిధుల పాత్రలు పోషించే పలువురుని అలరింపజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ విద్యాసాగర్ ఉపాధ్యాయులు బయ్య దేవేందర్ యాదగిరి, సైదులు, అబ్రహం ,ఉమా ,కళమ్మ,, నాగరాజు సిరి చందన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

సూర్యాపేట రూరల్:సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాటలు చెప్పడంతో పాటు డిఇఓ, ఎంఈఓలుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠాలను బోధించారు. డీఈవోగా ఎస్ శ్రీనాథ్, ఎంఈఓ గా సిహెచ్ రాకేష్, పాఠశాలను సందర్శించి పరిశీలించడం, ఆకట్టుకుంది అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బి అక్షర తో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. హెచ్ఎం సి హెచ్ రాములు, (ఏ ఏ పి సి చైర్మన్) విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్ అనిత, జి పుష్పావతి, కే సైదయ్య, బి నారాయణ, కే మహేశ్వరి, ఈ సైదులు, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభ్యాస్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థులలో నైపుణ్యత పెంపొందించేందుకు స్వపరిపాలన దినోత్సవం ఎంతగానో దోహదపడుతుందని పాఠశాల డైరెక్టర్ వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత అన్నారు. శుక్రవారం స్థానిక సంతోష్ నగర్ లోని అభ్యాస్ ప్రైమరీ స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకుందన్నారు. ఇలాంటి స్వపరిపాలన దినోత్సవాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని స్వపరిపాలన దినోత్సవం అనేది విద్యార్థులకు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడానికి, బాధ్యతను నేర్పడానికి నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమం. ఈ రోజున విద్యార్థులు కలెక్టర్ గా, ఎమ్మెల్యేగా, ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా, ఇతర పాఠశాల సిబ్బందిగా బాధ్యతలు స్వీకరించి, పాఠశాల నిర్వహణలో పాల్గొంటారు. బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ఇట్టి కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. అనంతరం చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్వేతా రెడ్డి అనితారెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

నవతెలంగాణ -చండూరు

మండలంలోని పుల్లెంల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చాపల శంకర్ కుటుంబాన్ని టీ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రాం రెడ్డి పరామర్శించి వారికి రూ.20వేల ఆర్థిక సహాయం చేశారు. నిరుపేద కుటుంబానికి అండగా ఉంటాం అని తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నవతెలంగాణ-కోదాడ టౌన్

శుక్రవారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు సిబ్బందిని పూలు, శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. నేడు సెలవు దినం కావడంతో శుక్రవారం వేడుకలు నిర్వహించినట్టు తెలిపారు. మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. మహిళలు కార్యక్రమాలను స్పష్టంగా, వేగవంతంగా పూర్తి చేయగలుగుతారని కొనియాడినారు. నేటి బాలికలు చైతన్యంతో ఆలోచించి చదువుకుంటే,భవిష్యత్తులో మహిళాభ్యున్నతి సాధ్యమన్నారు. మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరం సహకరించాలని కోరారు. మహిళా ఉపాధ్యాయులు మీనాక్షి, పద్మావతి, హేమలత, కళ్యాణి, రేణుక, సునీల, రాణి, పద్మ పాఠశాల సిబ్బంది విజయ, అంజమ్మ అరుణను సన్మానించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ సీనియర్ ఉపాధ్యాయురాలు వి.మీనాక్షి పాల్గొని మాట్లాడినారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసినారు.

తిరుమలగిరి:

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను శుక్రవారం ప్రాథమిక పాఠశాల తిరుమలగిరి యందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థుల తల్లులకు వివిధ రకాల ఆటలు నిర్వహించి , గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 30మంది తల్లులు పాల్గొన్నారు. వారందరికీ శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లులు చాలా సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ. శాంతయ్య , ప్రధానోపాధ్యాయులు కొసిరెడ్డి అశోక్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కవిత,సత్యనారాయణ రెడ్డి, వెంకటరామ నరసయ్య, సౌమ్యా బాయి, గిరి మరియు విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అర్వపల్లి :

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిమ్మాపురంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానోత్సవం నిర్వహించారు ఉపాధ్యాయులు సబియా సుల్తానా, మాధవి, రెహనా బేగం, లలిత కుమారి, స్కావెంజర్ ఇందిరమ్మ లను ప్రధాన ఉపాధ్యాయుడు కుంభం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలం అర్వపల్లి స్థానిక విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మహిళా శక్తిని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ పులిజాల వేణుగోపాల్ రావ్ ప్రధానోపాధ్యాయులు అనంతోజు వీరాచారి ఉపాధ్యాయినులు పులిజాల అనిత, అనంతోజు హర్షిని, నస్రీన్, శ్రావ్య, స్వాతి, పుష్ప, అనిత, సంధ్య, శ్రావణి పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎస్:

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల కమిటీ సమావేశం ఆత్మకూరు ఎస్ మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కే. యోగానంద చారి మాట్లాడుతూ 20 వ శతాబ్ద ప్రారంభంలో ప్రపంచవ్యాప్తంగా నూలు మిల్లులలో, కర్మగారాలలో పనిచేసే శ్రామిక మహిళలు తమ హక్కుల సాధన కోసం చేసిన త్యాగాలు, పోరాటాలు స్ఫూర్తికి నిదర్శనమే మార్చి 8,అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని అన్నారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ శనివారం సూర్యాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల నంబర్-2లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ మాసపత్రిక అధ్యాపకజ్వాల సంపాదక వర్గ సభ్యులు కళావతి గారు వర్తమాన సమాజంలో మహిళల సమస్యలు సవాళ్లు అనే అంశంపై ఉపన్యాసం చేస్తారని అన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఉపాధ్యాయులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లెద్దు వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఆర్ సుధాకర్ కవిత గ్రేస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు:

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే మహిళా దినోత్సవానికి అర్థం అనేది ఉంటుందన్నారు. శుక్రవారం మండలంలోని బేతవోలు గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని జరుపుకున్న సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు వారి పరిస్థితులను నియంత్రించుకునే సామర్థ్యం అధికారాన్ని వినియోగించుకోవడం సొంత లక్ష్యాలను సాధించుకోవడం వ్యక్తిగతంగా నైనా సమిష్టిగా నైన జీవితాల నాణ్యతను పెంచుకోవడానికి ఇతరులకు సహాయం చేయగల ప్రక్రియ సాధికారతే అలాంటి సాధికారతను మహిళలందరూ సాధించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా శ్రీనివాసరావు కల్పన సి ఆర్ పి నిర్మల ఓ ఎస్ రాజ్యం కోటేశ్వరరావు వీరబాబు శౌరి వెంకన్న ఉపేందర్ లాలు శ్రీధరు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి మండల కొండపాక గూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులు గా అనధికారులుగా రాజకీయ నాయకులు గా వివిధ పాత్రలను పోషిస్తూ స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హెప్సిబా తెలిపార ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు కలెక్టర్ గా మాధవి డి ఈ ఓ గా విగ్నేష్ ఎం ఈ ఓ గా తనీష్ కాంప్లెక్స్ హెచ్ఎం గా గాయత్రిలు పాత్రలను ఘనంగా పోషించారు పాఠశాలలో పండుగ వాతావరణం చూసి గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు హెప్సిబా ఉపాధ్యాయులు కుమారస్వామి స్వర్ణలత కృష్ణవేణి విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన వెదిరె బ్రదర్స్

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన సంకు లవణ్య అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం ను తెలుసుకున్న వెదిరె విజేందర్ రెడ్డి శనివారం చికిత్స పొందుతున్న లావణ్య ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వెదిరె పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకి అందజేశారు. ఈ సందర్భంగా విజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉండాలన్నదే వెదిరె పూలమ్మ ఫౌండేషన్ లక్ష్యం అని అన్నారు . గ్రామంలో వెదరె పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు గ్రామంలోని ప్రజలు ఫౌండేషన్ చైర్మన్ వేదిరె మెగా రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , విజేందర్ రెడ్డి అభినందించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మెన్

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన మండలి లింగయ్య యాదవ్ -నీరజల ఆహ్వానం మేరకు శుక్రవారం హాజరై నూతన వధూవరులు అనూష-లింగస్వామి యాదవ్ లను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,ముల్కలపల్లి మాజీ సర్పంచ్ మండలి రాములు యాదవ్, పోచంపల్లి మాజీ సర్పంచ్ గుత్తా తిరుమల్ రెడ్డి,మండలి లింగయ్య యాదవ్, పృథ్వీ రెడ్డి,పూల సైదులు,కర్నాటి యాదగిరి,మారుపాక వెంకటయ్య,వంగాల భాస్కర్ రెడ్డి, నితిన్,గజ్జల శివారెడ్డి,అనుముల కోటేష్, వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, కోడుమూరి నారాయణ రెడ్డి,పోలోజు రమేష్ చారి,ఇస్రం లింగస్వామి,తేరా అఖిల్ రెడ్డి,బొంగరాల నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

నిందితుడి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ

జగిత్యాలలో ఆశా వర్కర్ లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మండల ఆశా వర్కర్ యూనియన్,సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ జంపాల వసంత మాట్లాడుతూ ఆశా వర్కర్ పై జరిగినటువంటి అత్యాచారాన్ని యావత్ తెలంగాణ ప్రజలు ఖండించాలన్నారు. బాధిత ఆశా వర్కర్ కు ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టించి ఇవ్వాలని,ఐదు లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.అదేవిధంగా ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ పొనుగోటి సునీత,ఏర్పుల పద్మ,పగడాల బాలమణి,రోజా కౌసల్య,జాజాల అనిత పాల్గొన్నారు.

విశ్వ ఉనికి రహస్యం భౌతికమే.. ఓయూ విశ్రాంత ఆచార్యులు కవి కిషోర్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ డా ప్రేమ్ సాగర్ అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ ఉస్మానియా జెనెటిక్స్ విభాగం విశ్రాంత ఆచార్యులు కవి కిషోర్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వైజ్ఞానిక దృష్టిని అలవర్చుకొని జీవన విధానములో భాగంగా అన్వయించుకోవాలన్నారు. సమాజంలో ఎదురయ్యే అనేక సవాళ్లను సైన్స్ ద్వారా పరిష్కార మార్గాలకు పునాదులు వేయాలని సూచించారు. అనంతరం ఓయూ జెనెటిక్స్ విభాగం విశ్రాంతి ఆచార్యులు కవి కిషోర్ మాట్లాడుతూ విశ్వం ఉనికిని వివరించిన బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం పరిణామ సిద్ధాంతాల ప్రామాణికతను ప్రశ్నించే దీటైన సిద్ధాంతం వేరొ కటి లేదని అన్నారు. విశ్వం యొక్క ఉనికి గమనం భౌతిక గుణాల, ప్రమాణాల సత్యంగా గుర్తించాలన్నారు. విశ్వ రహస్యాలను శాస్త్రవేత్తలు ఇప్పటికీ కేవలం 30 శాతం మాత్రమే విశ్లేషించగలిగారని అన్నారు. ప్రతి పదార్థానికి, శక్తికి అభిముఖంగా డార్క్ పార్టికల్లు డార్క్ శక్తి ఉంటుందన్నారు. మానవుల్లో కేవలం 0. 4% వ్యత్యాసాల వల్ల ప్రతి ఒక్కరూ భిన్నంగా కనబడు తున్నారు అని, కానీ 99 శాతం ఒకే రకమైన జన్యుపదార్థంతో రూపొందినట్లు వివరించారు. మానవుల్లో కొంత శాతం మేర జంతువుల జన్యులతో పోలిన జన్యువులు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారని వివరించారు. మానవ స్వభావాలు అనేకం జన్య ప్రేరేపితంగా ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా ప్రేమ్ సాగర్, డా , డా ఉపేందర్ రెడ్డి, ఆచార్య అన్నపూర్ణ , డా దోమల రమేష్, డా కళ్యాణి, డా రూప, డా రామచందర్ గౌడ్, డా జ్యోతి, డా శివరాం పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని అబ్యాన్ ప్రైమరీ స్కూల్‌లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వంగాల నిరంజన్‌రెడ్డి పుష్పలతలు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిత పలువురిని ఆకట్టుకున్నారని అన్నారు. ఇలాంటి స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం ప్రతిభచూపినవిద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్వేతారెడ్డి, అనితారెడ్డి పాల్గొన్నారు.

మహిళాహక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి

నవ తెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మహిళా హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మలిగిరెడ్డి భీమార్జునరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్తానికకేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభకనబరుస్తూ, సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళల స్వప్నాలను, సంకల్పాలను గౌరవించి ప్రోత్సహించడం మనందరి బాధ్యత కావాలన్నారు. మహిళా సాధికారికతని ప్రోత్సహించడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలకు గౌరవం ఇవ్వడం, వారి హక్కుల సాధనకు అవకాశాలను కల్పించడం అనే అంశాలపై నేటి సమాజంలో మరింత చర్చ జరగాల్సి ఉందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు చేసిన కృషిని, వారి త్యాగాలను కొనియాడారు.

డ్రమసీడర్‌తో నేరుగా వరి విత్తడంపై శిక్షణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని కూనూర్ గ్రామంలో ప్రొఫెసర్ జియశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ విద్యార్థినులు వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా డ్రమ్ సీడర్‌తో నేరుగా 'వరి విత్తడం'అనే అంశం పై రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థినులు అనూష, సౌమ్య, రజిత , శ్వేత డ్రమ్ సీడర్ ను రైతుల ముందు ప్రదర్శించి- డ్రమ్ సీడర్ యొక్క భాగాలను, పనితనాన్ని , ప్రయోజనాలను వివరించారు. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తుకొని కూలీల కొరతను అధిగమించవచ్చన్నారు. కాలువల కింద ఆలస్యంగా నీరు వదిలినప్పుడు ముదురు నారుకు బదులుగా స్వల్పకాలిక రకాలను ఈ పద్ధతిలో సాగు చేసుకోవచ్చన్నారు. డ్రమ్ సీడర్ ద్వారా విత్తుకున్నప్పుడు ఎకరాకు 8–10 కిలోల విత్తనం మాత్రమే అవసరమవుతాయన్నారు. డ్రమ్ సీడర్ ద్వారా కూలీల అవసరం లేకుండా రైతు తన పాలంలో తానే విత్తుకోవచ్చన్నారు. చివరిలో ఏరువాక కేంద్రం, శాస్త్రవేత్తలు డాక్టర్ బి.అనిల్‌కుమార్, బి.రాజా, మధుశేఖర్ సందేహాలను నివృత్తి చేశారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ

సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు పొందాలని మండల విద్యాధికారి బాలూ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక పాఠశాల యన్ యస్ పి క్యాంప్‌లో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాష్యానాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఈరోజు ఏ బాధ్యతలు అయితే నిర్వహించారో ఆ బాధ్యతలు భవిష్యత్తులో కూడా నిర్వహించే విధంగా కృషి చేయాలన్నారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా సబీనా , డీఈఓ గా సల్మా , ఆర్జేడీ గా శ్రీమాన్, యంఈఓ గా రియాన్, ఏయంసి చైర్మన్ గా భవిజ్ఞ మరియు ఉపాధ్యాయులు గా విద్యార్థులు వివిధ హెూదాలను నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా టీచర్ లను , సిబ్బంది లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి నారాయణ,వడ్డగాని జానయ్య, గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, ఆదిలక్ష్మి, ఉషా రాణి, ఇందిరా, వెంకట లక్ష్మి , యుగెందర్, ఉమా మహేశ్వరీ ఆఫీస్ సబార్డినేట్ భూలక్ష్మి, మదారమ్మ, వాసు పాల్గొన్నారు.

మస్జిద్ కమిటి గురించి మహమూద్ అబద్ధాలు చెప్పారు

ముసల్లియానే మస్జిద్

నవతెలంగాణ-మిర్యాలగూడ

గురువారం చేసిన విలేఖరుల సమావేశంలో ఎండి. మహమూద్ ఆలీ మస్జిద్ సరాయే మీరాలం గురించి అన్ని అబద్ధాలు చెప్పారని మస్జిద్ ముసల్లియాన్ (నమాజ్ కు వచ్చే వారు) షేక్ అబ్దుల్లా, ఎంఎ.నాహిద్, ఎంఎ.సమీఖాద్రీ , ఖాజా హమీదుద్దిన్, ఎండి.అస్లాంలు ఆరోపించారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ గురువారం మహమూద్ విలేఖరుల సమావేశంలో పూర్తిగా అబద్ధాలు చెప్పారని వారన్నారు. సరాయే మీరాలం మస్జిద్ కమిటీ ఎండి. మహమూద్ ఆలీ అధ్యక్షతన కార్యవర్గాన్ని నవంబర్ 16, 2021లో రాష్ట్ర వక్ఫ్ బోర్డు మూడేళ్ల కాలానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందనిమూడేళ్ళ పదవీ కాలం నవంబర్ 16, 2024లో ముగిసిందన్నారు. కమిటీ గడువు పొడిగించ లేదన్నారు. సుమారు 33 సంవత్సరాల క్రితం వక్ఫ్ బోర్డు పర్యవేక్షణలో ముసల్లియాన్ మస్జిద్ తో ఎన్నిక ద్వారా ఎన్నికైనమహమూద్ ఆలి ప్రతి మూడు సంవత్సరాలకుఎన్నిక నిర్వహించకుండా వక్ఫ్ బోర్డు నుండి ప్రతీ సారి పదవీ కాలాన్ని పొడిగించుకుంటూ 33 సంవత్సరాల నుండి తన గుత్తాదిపత్యాన్ని, ఏక చాత్రాధిపత్యాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఆయన పదవీ కాలం ముగిసిన వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను చట్టబద్ధంగా విన్నవించుకున్నామని రాజకీయం లేనే లేదన్నారు. కమిటీ గడువు ముగిసిన తర్వాతనే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎన్నికలు పెట్టాలని బోర్డుకు సిఫార్సు లేఖ ఇచ్చారన్నారు. కమిటీ ఎమ్మెల్యే రద్దు చేయించారని ఆరోపణ నిరాధారమన్నారు. ఈ విషయంలో అందరికి అపోహలు మహమూద్ ఆలీ కల్పించారన్నారు. వక్ఫ్ బోర్డు కాంప్లెక్స్ కోర్టు ఆదేశాలు రాకముందు, వచ్చిన తర్వాత అద్దెలు వసూలు చేసి వక్ఫ్ బోర్డుకు చెల్లించకుండా తన వద్దనే లక్షలు ఉంచుకున్న ఘనత ఆయనదన్నారు. కాంప్లెక్స్ లో మహమూద్ ఆలీ నివాసముంటూ, నర్సింగ్ కాలేజీ నిర్వహిస్తూ లక్షలు అద్దె చెల్లించని ఘనత ఆయనదన్నారు. వక్ఫ్ బోర్డుకు, ప్రజలకు లెక్కలు చూపని ఘనత ఆయనదన్నారు. ఆయనపై ఆరోపణలు చేసే వారు బాకీ ఉన్నారని ఆయన ఎంత బాకీ లెక్కలు తేల్చాలన్నారు. ప్రజల్లో అపోహలు సృష్టించడం, చనిపోయిన వారిని కూడ వక్ఫ్ బోర్డును బురిడీ కొట్టించి మస్జిద్ కమిటీలో కార్యదర్శిగా నియమింప చేసిన ఘనత ఆయనదన్నారు. మస్జిద్ కమిటీ కేసును హైకోర్టు ఈ నెల 25కు వాయిదా వేయగా తనకే కోర్టు ఉత్తర్వులు అనుకూలంగా వచ్చాయని చెప్పుకునే ఘనత ఆయనదన్నారు. ఆరోపణలు చేసే వారు భక్షకులైతే ఆస్తులు, సొమ్ము కాపాడే వారు బోర్డుకు, ప్రజలకు లెక్కలు ఎందుకు చూపరాన్నారు. మస్జిద్ లో కనీస సౌకర్యాలు మెరుగు పరచ లేదు, బాగోగులు పట్టించుకోలేదన్నారు. మిర్యాలగూడ పట్టణంలో 30 మస్జిద్ లున్నా సరాయే మీరాలం ఒక్కటే వక్ఫ్ బోర్డు పర్యవేక్షణలో ఉంది కమిటీ కాలం ముగిసినందున 15 ఫిబ్రవరి 2025న వక్ఫ్ బోర్డు అధికారులు అధీనంలోకి తీసుకుని బాధ్యతలు చేపట్టారన్నారు. అదేవిధంగా మస్జిద్ బోరు మోటార్ చెడి పోతే వక్ఫ్ ఇన్స్పెక్టర్ చే కొత్త మోటార్ బిగించడం జరిగిందన్నారు. మరీ సేవ చేస్తున్న వారు ఎక్కడ దాక్కున్నారన్నారు. మసీదులోని వస్తు, సామాగ్రి జాబితా రాసుకుని, సిసి కెమెరాలు తొలగించి వక్ఫ్ బోర్డు అధికారులు తీసుకెళ్లారన్నారు. సీసీ కెమెరాల ధ్వంసం చేశారన్నది పచ్చి అబద్ధమన్నారు. ముగిసిన కమిటీని ఎందుకు కొనసాగించాలి, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నామన్నారు. అంతే ఎవరు గెలిస్తే వారే అన్నారు. సమావేశంలో ఎండి.ముజీబ్, ఎండీ.అరిఫ్, ఎండీ.ఆసిఫ్, హంజా ఖాద్రీ, పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం

త్వరలో గంధమల్ల ప్రాజెక్ట్‌కు టెండర్

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఎన్నికల్లో ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్నామని, గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం 1.41 టీఎంసీలుగా ఆమోదం తెలిపిందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సంతోషం వ్యక్తం చేసారు. శుక్ర వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు,గంధమల్ల గ్రామ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తుర్కపల్లి మండలం గంధమల్ల జలాశయం నిర్మాణానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపిందన్నారు.గురువారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో జలాశయం నిర్మాణానికి ఆమోదంతో ఆలేరు నియోజకవర్గంలో సాగు, తాగునీటికష్టాలు తొలగిపోనున్నాయన్నారు.కరువు నుంచి ఆలేరు నియోజకవర్గంలోని పలు మండలాలు విముక్తి కానున్నాయని సంతోషం వ్యక్తంచేశారు .గత అసెంబ్లీ సమావేశాలలో,నియోజకవర్గంలో జరిగిన సమావేశంలో 1.41 టీఎంసీకి రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు.గతేడాది ఆగస్టు 30న భువనగిరిలో జరిగిన పార్లమెంట్ స్థాయి సమీక్ష సమావేశంలో గంధమల్ల రిజర్వాయర్‌ను మంజూరు చేస్తున్నట్లు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమకుమార్‌రెడ్డి వెల్లడించారని ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదానికి పంపారని 1.41 టీఎంసీల సామర్థ్యంతో ఈ జలాశయ నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.

ఎస్‌బీఐలో హెల్త్ క్యాంపు

నవతెలంగాణ- నాగార్జునసాగర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు నాగార్జునసాగర్ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ నందు హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లుగా బ్రాంచ్ మేనేజర్ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా నాగార్జునసాగర్ బ్రాంచ్ పరిధిలో సమ భావన మహిళ సంఘాలకు చెందిన మహిళా లబ్ధిదారులకు 40 లక్షల రూపాయల రుణాలను మంజూరు చేసి అందజేసినట్లుగా తెలిపారు. దీంతోపాటు నాగార్జునసాగర్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో బ్యాంకుకు వచ్చిన మహిళా ఖాతాదారులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రాము నాయక్, అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ సూపర్వైజర్ కమలమ్మ, ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్ గంగాబాయి తదితరులు పాల్గొన్నారు.

కాల్వలోమొలిచిన పిచ్చి చెట్లను తొలగించాలి

నవ తెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన ప్రవహించే పెద్ద కాలువలో మొలిచిన పిచ్చి చెట్లను మొక్కలను తొలగించాలని ఎంసిపిఐయు రాష్ట్ర నాయకుడు వస్కుల మట్టయ్య అన్నారు. శుక్రవారం ఆయన కాలువను పరిశీలించి మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ పెద్ద మోరీ కాలువను శుభ్రం చేయకుండా మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, దీంతో ప్రజలు అనారోగ్యాన బారిన పడుతున్నారని ఆరోపంచారు. ఈ కాలువ వెంట ఆర్ అండ్ బి ఆఫీసు, సబ్ కలెక్టర్ ఆఫీస్, తహసిల్దార్ ఆఫీస్, ఎస్సీ బాలికల హాస్టల్, రంగన్న కాలనీ, మేదరి వాళ్లు నివసిస్తున్నారని, కాలువను శుభ్రం చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాల్వను శుభ్రం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సైదమ్మ, కాశి, కిరణ్, ఇమ్మానియేల్, సందీప్, చింటూ, చరణ్ తేజ్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన సాగరమాత ఉత్సవాలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ విజయపురి సౌత్‌లో సాగర మాత ఉత్సవాలు శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభమైనాయి. ఉత్సవాలు మొదటి రోజు అధిక సంఖ్యలో భక్తులు సాగర మాత మందిరాన్ని సందర్శించారు. సాగరమాత ఉత్సవాలు సందర్భంగా ఆలయాలను, జపమాల క్షేత్రాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. శుక్రవారం ఉదయం 5. 30 నిమిషాలకు సాగరమాత విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ దివ్య బలిపూజ నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. గోపు జోసఫ్ , ప్రతి పాటి మరియా దాసు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో తేరు ప్రదక్షిణ నిర్వహించిన అనంతరం సాగర మాత కళాబృందంచే యోసేపు చరిత్ర బుర్రకథ, విజయ కళా నాట్యమండలిచే ధనవంతుడు-బీదలాజరు నాటక ప్రదర్శన నిర్వహించారు. మరో రెండు రోజులపాటు కొనసాగా నున్నాయి.

నిర్లక్ష్య కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

విధినిర్వహనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ మండలంలోని బొప్పారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రమణపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఆత్మకూరు ఎస్ మండల ఎంపీడీవో హసీంకి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సూర్యాపేట జిల్లా రిప్రెసెంటేటివ్ గోపగాని రవికుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొప్పారం గ్రామ కార్యదర్శి రోజువారీగా గ్రామపంచాయతీకి కాని, గ్రామానికి కాని హాజరవడం లేదని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. గ్రామంలో 76 ఏండ్ల వృద్ధురాలు గోపగాని పెద్ద పుల్లమ్మ నల్ల కనెక్షన్ కోసం నెల రోజులుగా గ్రామ పంచాయతీ చుట్టూ తిరుగుతున్నా గ్రామ కార్యదర్శి దగ్గర నుండి స్పందించడం లేదన్నారు. ప్రభుత్వ పథకాల దరఖాస్తుల సమయంలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపించారు. గ్రామ కార్యదర్శి పై మరియు సిబ్బందిపైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు.

వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల హర్షం

నవతెలంగాణ-కోదాడటౌన్

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింత బాబు మాదిగ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఆయన కార్యాలయంలో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా మాదిగల 30 ఏళ్ల నాటి చిరకాల కోరిక అయినా ఏబీసీ వర్గీకరణను రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి దామోదర రాజనర్సింహ సూచనల మేరకు అమలు చేసినందుకు మాదిగల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మాల ఉప కులానికి చెందిన నేతగాని వెంకటేష్ మంత్రి దామోదర రాజనర్సింహ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వెంకటేష్ తక్షణమే మంత్రికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, వర్గీకరణ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

పోరుబాటను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మునగాల

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) నిర్వహించే పోరుబాటను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు పిలుపు నిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మండల విస్తృతస్థాయి సమావేశం బోళ్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 28 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజాసమస్యల పైన ఇంటింటి సర్వే ని ర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటిని పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24 మండల తాహసీ ల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపినారు. ఈ కార్య క్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యు లు షేక్ సైదా,బచ్చలకూర స్వరా జ్యం,మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య,ఉపేందర్, వెం కటాద్రి, సైదులు, లింగయ్య, సతీష్, పిచ్చయ్య, ప్రజా సంఘాల, నాయకులు గడ్డం వినోద్, మంగమ్మ, వివిధ గ్రామాల పార్టీ శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలిలి

నవతెలంగాణ-చిట్యాల

రైతులకు ఇచ్చిన హామీల ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేసి ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల మాజీ కార్యదర్శి అరూరి శ్రీను డిమాండ్ చేశారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం నాడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిపిన ప్రజా సమస్యల సర్వే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.రైతు బంధు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు నెలికంటి నర్సింహ, పంది నరేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు నాతి వెంకట్రామయ్య,అరూరి దుర్గయ్య, మామిడి రాములు చిర్రబోయిన లింగయ్య , తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని దామెర భీమనపల్లి గ్రామంలో శుక్రవారం క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్మెంట్ అధికారులు మిషన్ భగీరథ తాగునీటి సరఫరాను పరిశీలించారు.గ్రామంలోని మంచినీటి ట్యాంక్,బోర్లు,నల్లాలను పరిశీలించి తాగునీటి సరఫరా వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.తాగునీటిని పొదుపుగా ఎలా వాడుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించారు.వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.తాగునీటి సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ పి.నాగార్జున్,ఏఈ జి.వెంకటేశ్వర్లు,గ్రిడ్ ఏఈఈ వెంకట్,పంచాయతీ కార్యదర్శి శంకర్,మిషన్ భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.

నీళ్ల కలను తీర్చిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మునుగోడు

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి నీళ్లు ఎప్పుడొస్తాయోనని వస్తాయని ఆశతో ఎండ్ల తరబడి నుండి ఎదురుచూస్తున్న మునుగోడు మండల ప్రజల నీళ్ల కలను తీర్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటాం అని శనివారం డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మండలంలోని రత్తిపల్లి , పులిపలుపుల, గంగోరిగూడెం, కల్వ లపల్లి గ్రామాల రైతులతో కలిసి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం , పూలాభిషేకమును చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటుతున్న తరుణంలో ఒకవైపు పంటలు ఎండిపోతున్నాయి మరోవైపు తాగునీటి సమస్య ఏర్పడుతుండడంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడం తో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంటనే నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయాలని కోరారు. మునుగోడు మండలంలోని గ్రామాలకు కృష్ణా జలాలు రావడానికి ఎటువంటి కెనాల్ సౌకర్యం లేకపోవడంతో ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో కిలోమీటర్ మేర కాలువ తవ్వించారు అని తెలిపారు. ఆ కాల్వ ద్వారా చిట్యాల మండలంలోని నెరడ , ఎలికట్టె గ్రామాలలో ఉన్న చెరువులోకి నీరు చేరింది , అక్కడి నుండి మునుగోడు మండలం రత్తిపల్లి , పులిపలుపుల, గంగోరిగూడెం, కల్వ లపల్లి గ్రామాలకు కృష్ణా జలాలు రావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ , కాలువ వద్ద సంబరాలను నిర్వహించుకున్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు దోటి నారాయణ , మాజీ సర్పంచులు ఎం రాజేష్ గౌడ్ , నర్సిరెడ్డి , బొల్లురి నరసింహ , దోటి శ్రీను , పాపయ్య తదితరులు ఉన్నారు.

వేసవిలో ప్రజలకు మెరుగైన తాగు నీటి సరఫరా చేయాలి

ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



వేసవిలో ప్రజలకు మెరుగైన తాగు నీటి సరఫరా చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీఎల్ఆర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో జరిగిన అధికారులు సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దదేవులపల్లి ఫిల్టర్ బెడ్ ఏమైనా మరమ్మతులు వెంటనే చేసుకోవాలని నడి వేసవిలో రిపేర్లు వద్దని ఆయన అన్నారు. పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన.కోరారు. పారిశుధ్యం దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలు లేని చోట వేయాలని కోరారు. ఆస్తి పన్ను, నల్లా పన్నులు వసూలు ముమ్మరం చేయాలని సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. పెద్ద బకాయిదరులు, ఎగవేత దారులపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న పాల్గొన్నారు.

ఆశా వర్కర్ పై అత్యాచారానికి పాల్పడ్డ నిందితుడిపై ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-చండూరు

జగిత్యాల జిల్లా రాయికల్ లో దళిత మహిళ అయినా ఆశా వర్కర్ పై హత్యాచారానికి పాల్పడ్డ నిందితునిపైఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ డ్యూటీ పూర్తి చేసుకుని ఇంటికి తిరిగి వెళుతుండగా,ఒక కామాంధుడు దౌర్జన్యం చేసి,బెదిరించిఅత్యాచారానికి పాల్పడ్డాడని, ఘటన జరిగి వారం రోజులు కావస్తున్ననిందితుని పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేయలేదని తక్షణమే నిందితునిపై ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని,పోలీసుల నిర్లక్ష్యం, ప్రభుత్వం కఠినంగా వ్యవ రించకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఇవి పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, మహిళల రక్షణ కోసంతగిన చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనలో బాధితురాలికి సరైన వైద్యం అందించలేదని, పోలీస్ యంత్రాంగం నిందితుడికి అండగా ఉండి బాధితురాలికి అన్యాయం చేసి వైఖరి అవలంబిస్తున్నట్లు కనబడుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొనినిర్లక్ష్యంగా వ్యవహ రించిన పోలీస్ అధికారుల మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితుని కఠినంగా శిక్షించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితురాలికిసరైన వైద్యం అందించాలని,ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగం, మరి ఇతర ఆర్థిక సహాయసహకారాలుఅందించాలనివారు రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.

ఘనంగా చండూరులో రథోత్సవం...

నవతెలంగాణ-చండూరు

స్థానిక శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం విమాన రథోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శనం చేశారు. కొబ్బరికాయలు కొట్టి, రథం తాడుతూ లాగుతూ ఘనంగా నిర్వహించారు. చండూరు సిఐ వెంకటయ్య, ఎస్సై వెంకన్న,పుర ప్రముఖులు హాజరై స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాలుపంచుకున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భజన, కోలాట ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించినట్లుగా కమిటీ నిర్వాహకులు తెలిపారు.

అమరుల ఆశయాలు చిరస్మరణీయం

నవతెలంగాణ-కేతపల్లి

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పనిచేసి అమరులైన వారి ఆశయాల ఎల్లప్పుడూ చిరస్మరణీయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. శుక్రవారం కేతేపల్లి మండలంలోని బొప్పారం గ్రామం లో సిపిఐఎం పార్టీ సీనియర్ నాయకులు దుర్గం శ్రీరాములు 65 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందారు .అతని భౌతిక దేహానికి సిపిఐ ఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజచిన్న వెంకులు పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్న వెంకులు మాట్లాడుతూ శ్రీరాములు మృతికి సంతాపాన్ని శ్రీరాములు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య సుంకర సత్తయ్య చెరుకు సత్య టంగుటూరి వెంకన్న గుండ గాని భాగ్యమ్మ టంగుటూరి జాన చెరుకు రమేష్ సోమయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

వెంకటమ్మకు నివాళులర్పించిన బత్తుల ఉషయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఇరిగేషన్ విరలేశ్వర్ తల్లి గాలి వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె పార్థి వదేహానికి నార్కట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య నివాళులర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఐసెట్ నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

2025 -26 విద్యా సంవత్సరానికి గాను ఎంబీఏ ఎంసీఏలో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్ 2025 నిర్వహణ నోటిఫికేషన్‌ను ఐసెట్ చైర్మన్, విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కన్వీనర్ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి విడుదల చేశారు. జూన్ 8, 9 తారీకుల్లో నాలుగు విడతలుగా, తెలంగాణ వ్యాప్తంగా 16న ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు కన్వీనర్ ఆచార్య అల్వాల రవి తెలిపారు. ఈ నెల 10 నుండి మే 3వ తారీకు వరకు దరఖాస్తులు సమర్పించవచ్చున్నారు. 50 రూపాయల అపరాధ రుసుంతో మే 17 వరకు 500 రూపాయల అపరాధ రుసుంతో మే 26 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగులు 550 రూపాయలు, సాధారణ అభ్యర్థులు 750 రూపాయలు పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల్లో పొరపాట్ల సవరణకు మే 16 నుండి మే 20 వరకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి, డైరెక్టర్, డా రమేష్, డీన్, ఆచార్య బి. సరిత, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, సిఒఈ. డా. ఉపేందర్ రెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి, ప్రిన్సిపాల్ డా కె శ్రీదేవి, అరుణప్రియ, సుధారాణి, డా సబీనా హెరాల్డ్, ఆచార్య అన్నపూర్ణ, డా జక్కా సురేష్ రెడ్డి, డా హరీష్ కుమార్, డా సంధ్యారాణి, డా ఎస్ శ్వేత పాల్గొన్నారు.

ఆర్వో తాగునీటి ప్లాంట్ ఏర్పాటుకు బ్యాంకు అధికారులు గ్రీన్ సిగ్నల్

నవతెలంగాణ-పెద్దవూర

మండలం లోని పులిచెర్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి నీటి బోరు లో 1800 శాతం టీడీఆర్ ఫ్లోరిన్ శాతం చాలా ఎక్కువగా ఉన్నందున, అవి ఉప్పుగా ఉండడం తోనీరును విద్యార్థులు త్రాగలేక పోతున్నారు.గ్రామపంచాయతీ నుండి కూడా పాఠశాలకు మంచి నీటి సౌకర్యం లేనందున భోజన సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇట్టి సమస్య పరిష్కరించే దిశగా పాఠశాల అభివృద్ధి కమిటీ పాఠశాల ఉపాధ్యాయ బృందం అందరం కలిసి శుక్రవారం పులిచెర్ల గ్రామం లో వున్నఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ సంప్రదించారు.మా గ్రామపాఠశాలలో విద్యార్థుల త్రాగునీటి కోసం సోషల్ వెల్ఫేర్ కార్పరస్ ఫండ్ ద్వారా ఒక ఆర్వో నీటి ప్లాంటును,ఫిల్టర్ వాటర్ ప్లాంట్,ను ఏర్పాటుకు అభ్యర్థించారు.అందుకు బ్యాంక్ మేనేజర్ సానుకూలంగా స్పందించారని పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.బ్యాంకు ఉన్నతాధికారులను సంప్రదించి సుమారు 2,50,000 రూపాయల విలువ గల ఆర్వో మంచినీటి ప్లాంటు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని మేనేజర్ హామీ ఇచ్చారని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు బుడిగపాక సత్యనారాయణ, బొడ్డుపల్లి చిరంజీవి,ముని నాయక్,ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కనగల్ లో తహసీల్దార్ పద్మ ను శాలువా కప్పి సన్మానించారు. . ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ నేటి ప్రస్తుత సమాజ అభివృద్ధి లో మహిళా పాత్ర కీలకం అన్నారు. అన్ని రంగాలలో నేడు మహిళలు రాణిస్తున్నారు సావిత్రి బాయి పూలే, మల్లు స్వరాజ్యం, ఐలమ్మ కెప్టెన్ లక్ష్మీ సెహగల్ లాంటి ఎందరో మహిళలు అనేక రంగాలలో రాణించి ఆదర్శంగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పార్వతమ్మ ,జిల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ ఆక్రమ్, కనగల్ మండల నాయకులు నాగార్జున, సతీష్, శ్రవణ్, అనిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.